



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY



ఈ స్థలం [22 సెంట్లు]

అమ్మబడును

భూమి ప్లాట్ నిర్వహణ - అమ్మకం, అద్దె, కొనుగోలు లేదా పెట్టుబడి కోసం నివాస ప్రాంతంలో భవన నిర్మాణం మరియు గృహ ఉపవిభాగానికి అందుబాటులో ఉన్న ఖాళీ పొడి నేల భూమి ప్లాట్‌తో రియల్ ఎస్టేట్ భావన.




కె. అబెడ్నేగో(రాజు బాబు ) : 9985998066

సిహెచ్. సురేష్ : 9959996243

RAYAVARAM MANDAL, RAYAVARAM VILLAGE, EGDT : 533346



SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 | సంచిక : 171 | తూర్పుగోదావరి జిల్లా | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | శనివారం 14 మార్చి 2026 | పేజీలు : 12 | వెల : 2/-


ఉమ్మడి ఏపీ మాజీ డీజీపీ

## హెచ్‌జే దొర కన్నుమూత



హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డీజీపీ హెచ్‌జే దొర కన్నుమూశారు. గత కొంత కాలంగా ఆయన కిడ్నీ సమస్యతో బాధపడుతున్నారు. ఇవాళ ఉదయం డయాలసిస్ చేయించుకునేందుకు నిమ్స్‌కు వెళ్లారు. తిరిగి ఇంటికి వెళ్లిన తర్వాత ప్రమాదవశాత్తు బాత్‌రూమ్‌లో పడిపోయినట్లు తెలుస్తోంది. కుటుంబ సభ్యులు మళ్లీ ఆయన్ను నిమ్స్‌కు తరలించగా.. చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. ఏపీలోని శ్రీకాకుళం జిల్లాలో 1943లో హెచ్‌జే దొర జన్మించారు. 1965 ఐపీఎస్ బ్యాచ్ ఏపీ క్యాడర్‌కు చెందిన అధికారి. వివిధ హోదాల్లో పని చేసిన ఆయన.. 1996లో డీజీపీగా మిగతా .. 2లో..



నీటి భద్రత బాధ్యత

# సాగునీటి సంఘాలదే



సీఎం నారా చంద్రబాబు నాయుడు

గన్నవరం, విశ్వం వాయిస్ న్యూస్ : రాష్ట్రాభివృద్ధిలో రైతులది కీలక పాత్ర అని సీఎం చంద్రబాబు అన్నారు. వ్యవసాయంలో ఆధునిక టెక్నాలజీ వాడేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. సాగు పద్ధతుల్లో ఆధునికీకరణ తెస్తున్నామని చెప్పారు. కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గంలో పర్యటించిన సీఎం చంద్రబాబు.. 'అన్నదాత సుఖీభవ' నిధుల విడుదల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను కూడా రైతుబిడ్డనేనని, వారి కష్టాలు తనకు తెలుసని అన్నారు. "రైతుల కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. పంటలకు సమయానికి సాగునీరు అందిస్తున్నాం. పట్టిసీమ ద్వారా గోదావరి నీటిని కృష్ణా జలాలతో కలిపాం. రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తామని ఆ రోజు చెప్పాం. మీరు అండగా నిలిచారు. ఈ 20 నెలల్లో ఒక్కో అడుగు ముందుకేశాం.. సమస్యలు పరిష్కరిస్తున్నాం. అనేక సమస్యలున్నా రైతుల కోసం అనేక పనులు చేశాం. ధాన్యం సేకరించాక 24 గంటల్లో మీ ఖాతాల్లో నగదు జమ చేశాం. రైతు ఇబ్బంది పడకూడదనే అనేక రకాలుగా ఆదుకుంటున్నాం. ఇప్పుడు ఒక్కో రైతుకు రూ.6 వేలు ఇస్తున్నాం. రైతుల మిగతా .. 2లో..

రూ.119 కోట్లతో తెలుగు కల్చరల్ సెంటర్ నిర్మాణానికి

## ఏపీ క్యాబినెట్ ఆమోదం

అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ : సచివాలయం, హెచ్‌ఓడీ టవర్ల నిర్మాణాలకు ఏపీ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. మెకానికల్, ఎలక్ట్రికల్, ప్లంబింగ్ పనుల కోసం రూ.2,316 కోట్లకు పరిపాలనా అనుమతులిచ్చింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సమావేశమైన ఏపీ క్యాబినెట్ పలు కీలక మిగతా .. 2లో..

తృణమూల్ నేతలకు

## అపాయింట్‌మెంట్ ఇవ్వని రాష్ట్రపతి



విశ్వం వాయిస్ న్యూస్ : రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును కలిసేందుకు అపాయింట్‌మెంట్ కోరిన తృణమూల్ నేతలకు చుక్కెదురైంది. సమయాభావం వల్ల వారిని రాష్ట్రపతి కలవడం సాధ్యం కాదని అధికార వర్గాలు పేర్కొన్నాయి. పశ్చిమబెంగాల్‌లో ఆదివాసీలకు అందుతున్న సంక్షేమ పథకాలను రాష్ట్రపతికి తెలియజేసేందుకు 12 మంది సభ్యులతో కూడిన టీఎంసీ బృందం అనుమతి కోరగా.. ఈ మేరకు సమాధానం వచ్చింది. అయితే, వచ్చే వారం అయినా తమకు రాష్ట్రపతి సమయం కేటాయించాలని కోరుతూ ఆ బృందం మరో లేఖను రాష్ట్రపతి భవన్‌కు పంపించినట్లు తెలుస్తోంది. ఇటీవల రాష్ట్రతి ద్రౌపది ముర్ము పర్యటన సందర్భంగా ప్రొటోకాల్ ఉల్లంఘన చోటుచేసుకొన్న విషయం తెలిసిందే. నాడు దీనిపై ముర్ము స్వయంగా అసంతృప్తి వ్యక్తంచేశారు.ఉత్తర బెంగాల్‌లో అంతర్జాతీయ ఆదివాసీ సదస్సుకు రాష్ట్ర ప్రభుత్వం మిగతా .. 2లో..

## టెహ్రాన్‌లో భారీ పేలుడు..

ఇరాన్‌కు ట్రంప్ మరో వార్నింగ్



విశ్వం వాయిస్ న్యూస్ : ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో భారీ పేలుడు సంభవించింది. అమెరికా-ఇజ్రాయెల్ దాడులకు వ్యతిరేకంగా టెహ్రాన్ స్క్వేర్‌లో ఆందోళనకారులు నిరసన వ్యక్తం చేస్తుండగా ఈ ఘటన చోటు చేసుకున్నట్లు అక్కడి అధికారిక మీడియా వెల్లడించింది. ఇరాన్‌లోని మరో నగరం ఖజ్విన్‌లోనూ భారీ పేలుడు సంభవించింది. ఈ దాడులు ఎవరు చేశారనే విషయం తెలియరాలేదు. అయితే, ఖజ్విన్, టెహ్రాన్‌లో పేలుళ్లు జరుపుతామని ఇజ్రాయెల్ ముందే హెచ్చరించింది. మరోవైపు.. దాడులు జరుగుతున్నప్పటికీ మిగతా .. 2లో..

అమరావతి సీడ్ యాక్సెస్ రోడ్డు పనులపై

## మంత్రి నారాయణ సమీక్ష

బకింగ్‌హామ్ కెనాల్‌పై స్టీల్ బ్రిడ్జ్ పరిశీలన - భూసేకరణకు రైతులకు నెల రోజుల గడువు

ఈ నెలాఖరుకల్లా బ్రిడ్జ్ పనులు పూర్తి చేసే లక్ష్యం



అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణంలో కీలకమైన సీడ్ యాక్సెస్ రోడ్డుకు సంబంధించిన పనులను రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఉండవల్లి వద్ద బకింగ్‌హామ్ కెనాల్‌పై నిర్మిస్తున్న ఆధునిక స్టీల్ బ్రిడ్జ పనులను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా రాజధాని ప్రాంతానికి మెరుగైన రహదారి అనుసంధానంపై మంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. సీడ్ యాక్సెస్ రోడ్డును మంగళగిరి ప్రధాన రహదారితో అనుసంధానించేందుకు ఇంకా సుమారు 4.5 ఎకరాల భూమికి సంబంధించిన సమస్య పెండింగ్‌లో ఉందని మంత్రి తెలిపారు. ఈ భూమి సేకరణకు ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉన్నప్పటికీ రైతులకు మరో నెల రోజుల గడువు ఇస్తున్నట్లు వెల్లడించారు. ఏప్రిల్ 9 నాటికి రైతులు స్వచ్ఛందంగా భూసమీకరణకు ముందుకు రాకపోతే ప్రభుత్వం తప్పనిసరిగా భూసేకరణ మిగతా .. 2లో..

## భారత్ మా మిత్రదేశం

ఇరాన్ రాయబారి



విశ్వం వాయిస్ న్యూస్ : హర్మూజ్ జలసంధి మీదుగా భారత జెండాలున్న నౌకలు వెళ్లేందుకు ఇరాన్ అనుమతించినట్లు ఇటీవల వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. దీనిపై భారత్‌లోని ఇరాన్ రాయబారి మొహమ్మద్ ఫత్‌హలీ స్పందించారు. భారత్ తమకు మిత్రదేశమన్న ఆయన.. ఇరు దేశాల మధ్య బలమైన సంబంధాలు ఉన్నాయన్నారు. ఓ వార్తా సంస్థతో ఆయన మాట్లాడుతూ.. భారత నౌకలు సురక్షితంగా వచ్చేలా చూస్తామన్నారు. ఇరు దేశాలు ఈ ప్రాంతంలో ఉమ్మడి మిగతా .. 2లో..

## నాణ్యత లేని మధ్యాహ్న భోజనం

మంత్రి నారా లోకేష్ ఆగ్రహం



అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ : ఎన్టీఆర్ జిల్లా దేవుని చెరువు పాఠశాలలో నాణ్యత లేని మధ్యాహ్న భోజనం ఏర్పాటుపై మంత్రి నారా లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటన వల్ల విద్యార్థులు, తల్లిదండ్రులకు కలిగిన అసౌకర్యానికి క్షమాపణలు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి ఉత్తమమైన సంరక్షణ, నాణ్యమైన సేవలు అందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న ఆహార నాణ్యత తక్కువగా ఉందని సమాచారం అందిన వెంటనే చర్యలు తీసుకున్నామని తెలిపారు. విచారణకు త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేశామన్నారు. నివేదిక ఆధారంగా మిగతా .. 2లో..



## కామాఖ్య - చర్లపల్లి 'అమృత్ భారత్' ఎక్స్‌ప్రెస్ రైలు ప్రారంభం

హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ : అస్సాం, రెండు తెలుగు రాష్ట్రాలను అనుసంధానించే అమృత్‌భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రధాని నరేంద్ర మోదీ అస్సాంలో ప్రారంభించారు. అస్సాంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కామాఖ్య, చర్లపల్లి మధ్య స్లీపర్, జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లతో ఈ రైలు సేవలు అందించనుంది. దీంతో ఈశాన్య ప్రాంతాల వైపు వెళ్లే మిగతా .. 2లో..




(మొదటిపేజీ తరువాయి)

# నీటి భద్రత బాధ్యత సాగునీటి సంఘాలదే

ఖాతాల్లో ఏటా రూ.20వేలు జమ చేస్తున్నాం. కేంద్రం రూ.6వేలు ఇస్తే.. రాష్ట్ర ప్రభుత్వం రూ.14 వేలు ఇస్తోంది. ఆక్వా కల్చర్ రైతులకు రాయితీ కింద రూ.810 కోట్లు ఇచ్చాం. రైతులకు వ్యవసాయ పనిముట్లు ఇచ్చాం. డిజిటల్ క్రాప్ సర్వే చేయిస్తున్నాం. చెరువులు బాగు చేసి.. నీరు నింపేలా చర్యలు తీసుకున్నాం. ఖరీఫ్, రబీకి వాడుకున్నా ఇంకా చెరువుల్లో నీళ్లున్నాయి. మేం చేపట్టిన చర్యలతో భూగర్భజలాలు పెరిగాయి. కాలువల్లో పూడిక తీయాలని, డ్రెయిన్లు బాగు చేయాలని ఆదేశించాం. నీటి భద్రత ఇచ్చే బాధ్యత సాగునీటి సంఘాలదే. భూగర్భ జలాలు పెంచాలి. చివరి భూములకూ నీళ్లు ఇవ్వాలి. గోదావరి పుష్కరాలకు ముందే పోలవరం పూర్తి చేస్తాం. కృష్ణా డెల్టా మొత్తం సస్యశ్యామలం చేస్తాం. రైతుల ఇళ్ల వద్దకు వెళ్తాం.. పంటలపై అవగాహన కల్పిస్తాం. డిమాండ్ ఆధారిత పంటలు వేసేలా రైతులను ప్రోత్సహిస్తాం. వ్యవసాయ అధారిత పరిశ్రమలు మరిన్ని రావాలి. గన్నవరం విమానాశ్రయం నుంచి విదేశాలకు ఎగుమతులు పెరగాలి. ఎక్కడికక్కడ ఫుడ్ ప్రాసెసింగ్ చేసేలా ఏర్పాట్లు చేస్తున్నాం" అని చంద్రబాబు అన్నారు.

### రూ.119 కోట్లతో తెలుగు కల్చరల్ సెంటర్ నిర్మాణానికి

# ఏపీ క్యాబినెట్ ఆమోదం

నిర్ణయాలు తీసుకుంది. అమరావతి అభివృద్ధి, ఉపాధి సృష్టి, జలవనరులు, వ్యవసాయం, పరిశ్రమలు, పర్యాటకం, విద్యుత్ అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకుంది. సీఆర్డీఏ నిర్ణయాలకు రాష్ట్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది.

**క్యాబినెట్ నిర్ణయాలు**

**రూ.119 కోట్ల వ్యయంతో తెలుగు కల్చరల్ సెంటర్ నిర్మాణానికి ఆమోదం**

**రాజధాని అమరావతిలో వివిధ సంస్థలకు భూకేటాయింపులపై మంత్రివర్గ ఉపసంఘం ప్రతిపాదనలకు ఆమోదం**

**300 మంది హెడ్ కానిస్టేబుల్ పోస్టులను రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్ పోస్టులుగా అప్‌గ్రేడ్ ప్రతిపాదనకు ఆమోదం**

**చిన్న పరిశ్రమలకు ఊతమిస్తూ దాదాపు 17వేలమందికి ఉపాధి లభించేలా చర్యలు**

**3,500 సూక్ష్మ పరిశ్రమలకు రూ.300 కోట్లు ఆర్థిక వనరులు కల్పించే ప్రతిపాదనలకు ఆమోదం**

**ఎఫ్ఆర్ఏ పట్టాదారులకు రాయితీలు కల్పించే ప్రతిపాదనలకు ఆమోదం**

**మిషన్ శక్తి కింద ' సఖీ నివాస్' పేరుతో పనిచేసే మహిళల కోసం క్రెచ్ సౌకర్యాలతో హాస్టళ్లు**

**తిరుపతి, విజయవాడ, విశాఖ అప్పీల్ కార్యాలయాల పరిధిపై నిర్ణయం**

**ఏపీ పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ చట్ట గెజిట్‌కు ఆమోదం**

**పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ ఆర్డర్‌లో పోలవరం, మార్కాపురం జిల్లాలు చేర్చే ప్రతిపాదనలను కేంద్రానికి పంపే అజెండాకు అమోదం**

**పోలవరం ప్రాజెక్ట్ హెడ్ వర్క్సులో అదనపు గ్రానైట్ కొనుగోలు, లైనింగ్ పనులకు రూ.23.47 కోట్లు కేటాయింపు**

**పోలవరం ప్యాకేజ్-64 పనులకు రూ.24.51 కోట్లు మంజూరుకు అనుమతి**

**ధవళేశ్వరం ఇరిగేషన్ సర్కిల్‌లో అత్యవసర మరమ్మతు పనులకు నిధుల మంజూరు**

క్యాబినెట్‌లో అజెండా అంశాలు ముగిసిన తర్వాత వివిధ అంశాలపై సీఎం చర్చించారు. గ్యాస్ కొరత రాకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. కొందరు గ్యాస్‌కు బదులుగా ఎలక్ట్రిక్ స్టవ్‌లు వాడుతున్నారని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ఎలక్ట్రిక్ స్టవ్‌లతో విద్యుత్ డిమాండ్ పెరగడంతో పరిస్థితి పర్యవేక్షించాలని సీఎం సూచించారు. ఏప్రిల్ 2న శాఖల పనితీరుపై నివేదికలు ఇస్తానని, వాటి ఆధారంగా సమీక్ష చేసుకొని పురోగతి సాధించాలని సూచించారు. ఏప్రిల్ 2 నుంచి 90 రోజులపాటు జలధార కార్యక్రమం చేపట్టాలన్నారు. కాలువలు, డ్రెయిన్లు శుభ్రం చేయించి భూగర్భ జలాలను పెంచాలన్నారు. మే 15 నాటికి సాగునీరు విడుదల చేయాలని సీఎం ఆదేశించారు. చివరి ఎకరానికి కూడా నీరిచ్చేలా జలధార కార్యక్రమం జరగాలని సీఎం ఆదేశించారు.

### ఉమ్మడి ఏపీ మాజీ డీజీపీ

# హెచ్‌జే దొర కన్నుమూత

పదోన్నతి పొందారు. 2002లో సీఐఎస్ఎఫ్ డీజీగా డిప్యుటేషన్‌పై వెళ్లారు. పదవీ విరమణ చేసిన తర్వాత కూడా కేంద్ర విజిలెన్స్ కమిషనర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు.

### తృణమూల్ నేతలకు

# అపాయింట్‌మెంట్ ఇవ్వని రాష్ట్రపతి

అనుమతి నిరాకరించిందని నాడు తెలిపారు. రాష్ట్ర పర్యటనకు వచ్చిన తనకు సీఎం నుంచి గానీ.. మంత్రుల నుంచి గానీ అధికారిక స్వాగతం లభించలేదని పేర్కొన్నారు. తాను ముఖ్యఅతిథిగా హాజరుకావాల్సిన ఆదివాసీ సదస్సుకు ఆ రాష్ట్రప్రభుత్వం అనుమతి ఇవ్వకపోవడాన్ని ఆమె ప్రశ్నించారు. 9వ అంతర్జాతీయ సంతాల్ సదస్సులో ప్రసంగించడానికి రాష్ట్రపతి బెంగాల్‌లోని సిలిగుడికి వెళ్లిన సందర్భంగా ఈ పరిణామాలు చోటుచేసుకొన్నాయి. ఈ ఘటనపై అధికార, ప్రతిపక్షాల మధ్య పరస్పర విమర్శలు చెలరేగాయి.

# టెహ్రాన్‌లో భారీ పేలుడు..

వేలాది మంది పౌరులు టెహ్రాన్ వీధుల్లోకి వచ్చి ఇజ్రాయెల్, అమెరికాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తుండటం గమనార్హం.

**ఏం జరుగుతుందో చూడండి: ట్రంప్**

ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోసారి హెచ్చరికలు చేశారు. మతి చెడిన నేతలకు ఇవాళ ఏం జరుగుతుందో మీరే చూస్తారని అన్నారు. "ఇరాన్ నౌకాదళం ఇప్పటికే కనుమరుగయ్యింది. వైమానిక దళం కూడా ఇక ఉండదు. క్షిపణులు, డ్రోన్లు పూర్తిగా ధ్వంసం అవుతున్నాయి. వారి నాయకులు తుడిచిపెట్టుకు పోయారు. 47 ఏళ్లుగా అమాయకులను పొట్టన పెట్టుకుంటున్నారు. అమెరికా అధ్యక్షుడిగా వారిని అంతం చేస్తున్నా" అని సోషల్ మీడియాలో ట్రంప్ పేర్కొన్నారు. అయితే, ఇరాన్ త్వరలో లొంగిపోనుందని ఇటీవల జరిగిన జీ7 నేతల వర్చువల్ సమావేశంలో ట్రంప్ పేర్కొన్నట్లు యాక్సియోస్ వార్తా సంస్థ కథనం వెల్లడించింది.

**నలుగురు అమెరికా సైనికులు మృతి..**

ఇక, అమెరికాకు చెందిన రీఫ్యూయలింగ్ విమానం కేసీ-135 ట్యాంకర్ ఉత్తర ఇరాక్‌లో కుప్పకూలిన ఘటనలో నలుగురు సిబ్బంది ప్రాణాలు కోల్పోయినట్లు అమెరికా మిలటరీ సెంట్రల్ కమాండ్ వెల్లడించింది. ప్రమాద సమయంలో విమానంలో ఆరుగురు సిబ్బంది ఉండగా.. అందులో నలుగురు చనిపోయినట్లు పేర్కొంది. సహాయక చర్యలు కొనసాగిస్తున్నామని, ఘటనకు దారితీసిన పరిస్థితులపైనా దర్యాప్తు చేస్తున్నామని తెలిపింది.

### అమరావతి సీడ్ యాక్సెస్ రోడ్డు పనులపై

# మంత్రి నారాయణ సమీక్ష

చేపట్టాల్సి వస్తుందని మంత్రి స్పష్టం చేశారు. రాజధాని అభివృద్ధి కోసం రైతులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బకింగ్‌హామ్ కెనాల్‌పై నిర్మిస్తున్న స్టీల్ బ్రిడ్జ్ పనులు వేగంగా కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు. ఈ నెలాఖరుకల్లా పనులు పూర్తి చేస్తామని నిర్మాణ సంస్థలు హామీ ఇచ్చినట్లు చెప్పారు. అలాగే గుంటూరు ఛానల్, కొండవీటి వాగులపై మరో రెండు స్టీల్ బ్రిడ్జిలు నిర్మించనున్నట్లు వెల్లడించారు. ఈ రెండు బ్రిడ్జిలు కూడా పూర్తయితే సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణం పూర్తవుతుందని మంత్రి నారాయణ తెలిపారు. రాజధాని ప్రాంతానికి మెరుగైన రవాణా సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు.

# భారత్ మా మిత్రదేశం

ప్రయోజనాలు కలిగి ఉన్నాయని ఇరాన్ రాయబారి పేర్కొన్నారు. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల్లో భారత ప్రభుత్వం వివిధ అంశాల్లో సాయం చేసిందన్నారు. హర్మూజ్ ద్వారా కొన్ని దేశాల నౌకలు వెళ్లేందుకు అనుమతిస్తామని ఇరాన్ డిప్యూటీ విదేశాంగ మంత్రి ప్రకటించిన మరుసటి రోజే ఫత్‌హలీ ఈ వ్యాఖ్యలు గమనార్హం. ఇదిలాఉంటే, నౌకలకు సంబంధించి ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీతో పలుమార్లు చర్చలు జరిపినట్లు భారత విదేశాంగ ఇటీవల పేర్కొన్న విషయం తెలిసిందే.

**లెబనాన్‌లో 100కు చేరిన చిన్నారుల మరణాలు**

లెబనాన్‌లోని హెజ్‌బొల్లా నేతలే లక్ష్యంగా ఇజ్రాయెల్ కొనసాగిస్తోన్న భీకర దాడుల్లో ఇప్పటివరకు 100 మంది చిన్నారులు ప్రాణాలు కోల్పోయినట్లు లెబనాన్ ఆరోగ్యశాఖ వెల్లడించింది. రెండు వారాల క్రితం మొదలైన యుద్ధంలో ఇప్పటివరకు 773 మంది చనిపోయారని, వారిలో 62 మంది మహిళలు ఉన్నారని తెలిపింది. ఈ దాడుల్లో మరో 1900 మంది గాయపడినట్లు లెబనాన్ ఆరోగ్యశాఖ పేర్కొంది.

# నాణ్యత లేని మధ్యాహ్న భోజనం

ఆహారం సరఫరా చేస్తున్న ఏజెన్సీని మార్చడంతో పాటు ప్రధానోపాధ్యాయుడిని సస్పెండ్ చేశామని వెల్లడించారు. ఇలాంటి సమస్యలు మళ్లీ తలెత్తకుండా పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేస్తున్నామని తెలిపారు. LEAP యాప్ ద్వారా తల్లిదండ్రుల నుంచి నేరుగా ఫీడ్‌బ్యాక్ వచ్చే విధంగా వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని.. తద్వారా సమస్యలు గుర్తించి వెంటనే చర్యలు తీసుకుంటామని అన్నారు.

## కామాఖ్య - చర్లపల్లి 'అమృత్ భారత్' ఎక్స్‌ప్రెస్ రైలు ప్రారంభం

ప్రయాణికులకు తక్కువ ఛార్జీలతో సౌకర్యవంతమైన ప్రయాణం సాధ్యమవుతుంది. ఈ రైలు మార్గమధ్యంలో ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లోని శ్రీకాకుళం రోడ్, విజయనగరం జంక్షన్, పెందుర్తి, దువ్వాడ, సామర్లకోట జంక్షన్, రాజమహేంద్రవరం, తణుకు, భీమవరం టౌన్, గుడివాడ, విజయవాడ, గుంటూరు, నల్గొండ స్టేషన్లలో ఆగుతుంది.

### నూకంబిక అమ్మవారి

# జాతర ఉత్సవాలు విజయవంతం చెయ్యండి

## కొత్తపేట ఎమ్మెల్యే బండారు, డీఎస్పీ మురళీమోహన్






**ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల ఆరాధ్య దైవమైన ఆలమూరు మండలం చింతలూరు శ్రీ నూకంబిక అమ్మవారి జాతర, తీర్థ మహోత్సవ ఉత్సవాలు విజయవంతం అయ్యేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్, కొత్తపేట డిఎస్పీ సుంకర మురళి మోహన్ పేర్కొన్నారు. చింతలూరు శ్రీ నూకంబిక అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఈ నెల 18వ తేదీ నుండి జరిగే ఉత్సవాల నిర్వహణపై పలు శాఖల అధికారులు, నాయకులు, భక్తులతో కలిసి శుక్రవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఉగాది నుండి నెల రోజులు పాటు జరిగే అమ్మవారి ఉత్సవాలను విజయవంతంగా సాగేందుకు పలు శాఖలతో సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా వైద్య ఆరోగ్యశాఖ, పారిశుద్ధ్యం, శాంతి భద్రతలు, మంచినీరు, అగ్నిమాపక అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. దర్శనం సమయంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలన్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు, చిన్నారులకు పాలును అందించే ఏర్పాటు సౌకర్యాలపై చర్చించారు. దాతల సహకారంతో రూ.80 లక్షల నిధులతో నిర్మించిన తూర్పు, పడమర రాజగోపురాలను, రూ.5 లక్షల దేవస్థానం నిధులతో నిర్మించిన 5 షెడ్లను, రూ.9 లక్షల దేవస్థానం నిధులతో కొనుగోలు చేసిన జనరేటర్ ను, రూ.24 లక్షలతో స్వచ్ఛ భారత్ స్కీము ద్వారా నిర్మించిన 24 మరుగుదొడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. నెల రోజుల పాటల ద్వారా రూ.70 లక్షల వరకూ ఆదాయం దేవస్థానానికి లభించిందని తెలిపారు. అనంతరం అధికార యంత్రాంగంతో కలిసి అమ్మవారిని ఎమ్మెల్యే దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి చైర్మన్ వీరి అప్పారావు గౌడ్, పాలెం రూరల్ సిఐ సిహెచ్ విద్యాసాగర్, ఎంపీడీవో ఏ రాజు, ఆలయ కార్యనిర్వాహక అధికారి ఉండవల్లి వీర్రాజు చౌదరి, తాసిల్దార్ కేజే ప్రకాష్ బాబు, ఎస్సై ఎన్ నరేష్, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

### ప్రభుత్వం ఇళ్ల మంజూరుపై

# ప్రజల తీవ్ర అసంతృప్తి

## - గృహ నిర్మాణ అనుమతుల కోసం బొడ్డుకు వినతి



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజానగరం నియోజకవర్గంలో పలువురు గృహ నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయాలని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాజమహేంద్రవరం రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరికి వినతి పత్రాలు అందజేశారు. శుక్రవారం ఆయన బూరుగుపూడి గేటు వద్ద ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పలు సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి పలు గ్రామాల నుండి లబ్ధిదారులు వచ్చి ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్న నేటికీ గృహాలు మంజూరు చేయకపోవడంతో బొడ్డుకు వినతి పత్రాలు సమర్పించారు. రాజానగరం నియోజకవర్గంలోని ప్రజలు ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడగానే అర్హులందరికీ ఇళ్ల స్థలాలు, ఇంటి నిర్మాణానికి లోన్లు వస్తాయని వెయ్యి కళ్ళతో ఎదురు చూసారు. కూటమి ప్రభుత్వంలో మధ్య తరగతి ప్రజలకు "సొంత ఇంటి కల" నెరవేరుతుందని, ఎన్నో ఆశలతో ఉన్న ఇల్లు కూలగొట్టుకొని, పునాదులు పూర్తి చేసి మరింత జాప్యం కావడంతో అప్పు,సప్పు చేసి ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకున్నారు. ఇటీవల ప్రభుత్వం వీరి ఆశలపై నీళ్లు జల్లుతూ ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకున్న లబ్ధిదారులు అర్హులు కాదని, పునాది వరకు మాత్రమే నిర్మించుకున్న వారే అర్హులని చెప్పడంతో చాలామంది మానసికంగా కృంగిపోయి, అప్పులు ఊబిలో కూలికి పోయామన్న ఆందోళనకు గురవుతున్నారు. దీంతో ఎన్డీఏ ప్రభుత్వం పై ఇంటి నిర్మాణాల విషయంలో ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారులపై ప్రభుత్వం కనికరం చూపి, వారికి ఆర్థిక సహాయ అందించాలని కోరుతున్నారు. పలువురు లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేయాలని బొడ్డుకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు తనకాల నాగేశ్వరరావు, కంటే నాగకేశవరావు,గంగిశెట్టి చంటిబాబు, అడపా వీరబాబు, రొంగల శ్రీనివాస్, కొయ్యే సామ్యూల్, పరస శ్రీను, మాత ప్రభు తదితరులు పాల్గొన్నారు.

# భర్త ఎదుటే భార్య ఆత్మహత్య

## గొడవ తర్వాత ఉరి వేసుకున్న మహిళ - ఘటనను ఆపకుండా వీడియో తీసిన భర్త ఘటనపై పోలీసులు దర్యాప్తు ప్రారంభం



**కడప, విశ్వం వాయిస్ న్యూస్ :** కడప జిల్లాలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. భర్త కళ్లెదుటే భార్య ఆత్మహత్య చేసుకున్న సంఘటన స్థానికంగా కలకలం రేపింది. అంతేకాకుండా ఆత్మహత్య చేసుకుంటున్న భార్యను ఆపకుండా భర్త నవ్వుతూ వీడియో తీసినట్టు ఆరోపణలు రావడం ఈ ఘటనను మరింత వివాదాస్పదంగా మార్చింది. రాజంపేట మండలం బోయినపల్లి గ్రామానికి చెందిన శ్రీరామ్ శ్రీనివాస్ రైల్వే శాఖలో లోకో పైలెట్‌గా పనిచేస్తున్నారు. ఆయనకు కృష్ణవేణితో వివాహం జరిగింది. కొంత కాలంగా దంపతుల మధ్య వివాదాలు జరుగుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. తాజాగా ఇద్దరి మధ్య మరోసారి గొడవ చోటుచేసుకున్నట్లు సమాచారం. ఈ క్రమంలో క్షణికావేశంలో కృష్ణవేణి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. అయితే ఆ సమయంలో అక్కడే ఉన్న భర్త ఆమెను అడ్డుకునే ప్రయత్నం చేయకుండా జరిగిన ఘటనను వీడియోగా చిత్రీకరించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఘటన స్థానికంగా తీవ్ర ఆందోళనకు దారితీసింది. విషయం తెలిసిన వెంటనే పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి పూర్తి స్థాయి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు. ఘటనకు దారితీసిన అసలు కారణాలను తెలుసుకునేందుకు అన్ని కోణాల్లో విచారణ కొనసాగుతోంది.

# పిఠాపురం వర్మ మళ్ళీ ఫైర్... మ్యాటర్ క్లియర్



పిఠాపురం వర్మగా సోషల్ మీడియాలో పాపులర్ అయిన ఎస్వీ ఎస్ ఎన్ వర్మ ఆగ్రహంగా ఉన్నారు. అది తనకేదో నామినేటెడ్ పదవి దక్కలేదనో లేక తనకు అధికార అందలాలు లభించలేదనో కానే కాదు, తన అధినాయకుడు టీడీపీ అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబుకు అవమానం జరిగింది అన్నది పిఠాపురం వర్మ తీవ్ర ఆరోపణ. పెద్దాయన కూటమికి పెద్ద దిక్కు అయిన బాబు విషయంలో ఇలా చేస్తారా అని పిఠాపురం వర్మ అగ్గి మీద గుగ్గిలం అయిపోతున్నారు. ఇలాగైతే చాలా కష్టమని కూడా చెప్పేస్తున్నారు.

**ఫోటో చిన్నగా వేస్తారా :** ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోటో చిన్నగా జస్ట్ స్టాంప్ సైజులో వేస్తారా అని పిఠాపురం వర్మ అధికారుల మీద గరం గరం అవుతున్నారు. అసలు ఏమనుకుంటున్నారు అని కూడా నిలదీస్తున్నారు స్థానికంగా జరిగిన ఒక కార్యక్రమంలో చంద్రబాబు ఫోటోని మరీ చిన్నగా వేయడం పట్ల వర్మ అయితే తట్టుకోలేకపోతున్నారు. బాబుకు అవమానం జరిగితే సహించేది లేదని పిఠాపురం మునిసిపల్ అధికారులకు ఆయన స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చేసారు. విషయం ఏంటి అంటే స్వచ్ఛాంధ్రా శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న వర్మ చంద్రబాబు ఫోటో చిన్నగా ఉండడం చూసి సీరియస్ అయ్యారు.

**ఎందుకిలా చేస్తున్నారు :** తాను ఇటీవల కాలంలో జరుగుతున్న విషయాలను గమనిస్తున్నాను అని ఆయన అధికారుల మీద ఫైర్ అయ్యారు. ఈ మధ్య జరిగే ప్రతీ కార్యక్రమంలో చంద్రబాబు ఫోటోని తీసివేయడం లేదా చిన్నగా వేయడం చూస్తున్నాను అని కూడా అంటున్నారు. ఈ మధ్యనే జరిగిన సంక్రాంతి సంబరాలలో కూడా చంద్రబాబు ఫోటో పెట్టకపోవడం ఏమిటి అని వర్మ అధికారులను సూటిగానే ప్రశ్నించారు. ముఖ్యమంత్రి ఫోటోనే తీసివేస్తారా ఇంతకంటే దారుణం ఉంటుందా అని వర్మ అంటున్నారు.

**వారే చిచ్చు పెడుతున్నారు :** ఒక వైపు పదిహేనేళ్ళ పాటు ఏపీలో కూటమి పార్టీలు కలసి ఉండాలని పెద్దలంతా చెబుతున్నారని ఆ విధంగా ప్రభుత్వం కూడా ఉందని కానీ అధికారులు మాత్రం ఇవేమీ పట్టనట్లుగా చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తున్నారు అని వర్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను అయితే ఈ విషయాల మీద ఎంత సహనంగా ఉన్నా క్యాడర్ అయితే తన మాట అసలు వినే పరిస్థితిలో లేరని వర్మ తేల్చి చెప్పేసారు. ఇలా దారుణమైన తీరులో అధికారులు ఉంటే ఎలా అని ఆయన అంటున్నారు.

**తప్పు పట్టాల్సి ఉంటుంది :** కూటమిలో మూడు పార్టీలు ఉన్నాయని, ఇందులో ఏదో ఒక పార్టీకి అగౌరం జరిగినా మిగిలిన రెండు పార్టీలనూ తప్పు పడతారు అని వర్మ అన్నారు. ఆ పరిస్థితికి అధికారులు కారణం కారాదని ఆయన హితవు చెప్పారు. మా నాయకుడికే గౌరవం ఇవ్వలేని పరిస్థితి ఉంటే ఎలా అని వర్మ తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. పనిలో పనిగా వర్మ చేసిన త్యాగం గురించి కూడా వర్మ అనుచరులు గుర్తు చేస్తున్నారు. కూటమి ధర్మానికి కట్టుబడి పవన్ కోసం గత ఎన్నికల సమయంలో తన ఎమ్మెల్యే సీటునే త్యాగం చేశారు అని వారు అంటున్నారు. మరి కూటమి అంతా ఒక్కటిగా ఉండాలని పై స్థాయిలో కోరుకుంటూంటే దిగువ స్థాయిలో మాత్రం ఈ విధమైన పరిస్థితి ఉంటే ఎలా అన్న చర్చ పెద్ద ఎత్తున సాగుతోంది. బాబు ఫోటో స్టాంప్ సైజా అని వర్మ చేసిన బిగ్ సౌండ్ పిఠాపురానికే పరిమితం అవుతుందా లేదా పై స్థాయిలో రీ సౌండ్ చేస్తుందా అన్నది చూడాల్సి ఉంది.

# ఎడిటర్ వాయిస్

## అకాపల్లి నుంచి తుని.. రూపు రేఖలు మారిపోతాయి!

జస్ట్ పదేళ్ళలో మహా నగరాల జాబితాలో ఈ ప్రాంతం చేరేందుకు ఆస్కారం ఇచ్చేలా ఒక భారీ ప్రాజెక్టు నిర్మాణానికి ఇక్కడ శ్రీకారం చుట్టబోతున్నారు. అభివృద్ధి జరిగితే ఏ ప్రాంతం అయినా అద్భుతంగా ముందుకు సాగుతుంది. ఊహించనంత మార్పు కనిపిస్తుంది. ఈ రోజున మహా నగరాలుగా ఉన్న ప్రాంతాలు అన్నీ అభివృద్ధిని అండగా చేసుకుని ఎదిగినవే. ఇపుడు అలాంటి భాగ్యం అనకాపల్లి జిల్లాకు దక్కబోతోంది. ఏకంగా అనకాపల్లి నుంచి తుని దాకా ఉన్నప్రాంతం అంతా ప్రగతికి సిసలైన చిరునామాగా మారిపోతోంది. జస్ట్ పదేళ్ళలో మహా నగరాల జాబితాలో ఈ ప్రాంతం చేరేందుకు ఆస్కారం ఇచ్చేలా ఒక భారీ ప్రాజెక్టు నిర్మాణానికి ఇక్కడ శ్రీకారం చుట్టబోతున్నారు.

**దేశంలోనే అతి పెద్ద ప్రాజెక్ట్ :** ఇక అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో ఏకంగా దేశంలోనే అతి పెద్ద ప్రాజెక్ట్ రాబోతోంది. ఆర్సెలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్ కి ఈ నెల 23న శంకుస్థాపన జరగబోతోంది. ఈ భారీ ప్రాజెక్ట్ అనకాపల్లి జిల్లాకు రావడంతో దశ తిరగనుంది. ఏకంగా 2,200 ఎకరాల భారీ విస్తీర్ణంలో 1.5 లక్షల కోట్ల విలువైన అతి పెద్ద ప్రాజెక్ట్ గా ఆర్సెలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్ ఉండబోతోంది.

**రెండు దశలలో నిర్మాణం :** ఇక ఆర్సెలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్ నిర్మాణం రెండు దశలలో జరుగుతుంది. తొలి దశ 2029 నాటికి పూర్తి అయితే 8. 2 మిలియన్ టన్నులు సంవత్సరానికి స్టీల్ ఉత్పత్తి చేస్తుంది. దీని కోసం ఎనభై వేల కోట్లతో తొలి దశ నిర్మాణం పనులు మొదలు కానున్నాయి. ఇక రెండవ దశలో చూస్తే 2034 నాటికి 10.5 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి సామర్థ్యంతో పూర్తి స్థాయిలో సిద్ధం అవుతుంది. ఈ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు ద్వారా 30 వేల మంది దాకా ఉద్యోగాలు వస్తాయని అంచనా వేస్తున్నారు. దేశంలోనే అతిపెద్ద ఉక్కు కర్మాగారంగా ఇది నిర్మాణం కాబోతోంది. అలగే ఈ ప్రాంతంలో ఒక కీలకమైన గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టుగా దీనిని ముందుకు తీసుకుని వస్తున్నారు.

**రూపు రేఖలు మారిపోతాయి :** ఇప్పటిదాకా అనకాపల్లి ప్రాంతంలో ఇంతటి పెద్ద ప్రాజెక్ట్ ఏదీ రాలేదు. తొలిసారిగా ఈ భారీ ఉక్కు కర్మాగారం రావడంతో ఈ ప్రాంతం రూపు రేఖలు మొత్తం మారిపోతాయని అంటున్నారు. ఉపాధి కోసం వేరే ప్రాంతాలకు వెళ్ళే బాధ తప్పడమే కాదు ఘనంగా ఉక్కు కర్మాగారంలో ఉద్యోగం స్థానికులకు దొరుకుతుంది. అంతే కాదు ఇప్పటిదాకా ఉక్కు నగరంగా విశాఖకు ఉన్న పేరు ఈ ప్రాజెక్టు తరువాత అనకాపల్లికి కూడా దక్కనుంది. కేవలం ఉక్కు కర్మాగారం మాత్రమే కాదు అనుబంధంగా అనేక ఇతర ప్రాజెక్టులు వస్తాయి కాబట్టి పారిశ్రామికంగా అనకాపల్లి జిల్లాలో ఊహించని అభివృద్ధి జరుగుతుందని అంచనా వేస్తున్నారు.

**మోడీ బాబు చేతుల మీదుగా :** ఈ భారీ ఉక్కు కర్మాగారానికి ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా శ్రీకారం చుడతారు. ఉక్కు కర్మాగారం శంకుస్థాపన కోసం ప్రధాని ఆ రోజున విశాఖ పర్యటన పెట్టుకున్నారని చెబుతున్నారు. ఏపీ విభజన తరువాత రాష్ట్రానికి అందులోనూ ఉత్తరాంధ్రకు అతి పెద్ద ప్రాజెక్ట్ గా ఈ స్టీల్ ప్లాంట్ రావడం అంటే గ్రేట్ అని అంటున్నారు.

**మహర్దశ పట్టనుంది :** ఇక అనకాపల్లి జిల్లా కేంద్రం నుంచి తుని దాకా ఉన్న దాదాపు 65 కిలోమీటర్ల ప్రాంతం అంతా పూర్తిగా ప్రగతి దారులలో సాగనుంది. ఒక్కసారి కనుక ఉక్కు కర్మాగారం కార్యకలాపాలు ప్రారంభమయ్యాక ఈ ప్రాంత రూపురేఖలనే మార్చివేసే అవకాశం ఉందని భావిస్తున్నారు.



కేవలం పదేళ్ల కాలంలో అయితే ఈ ప్రాంతాలు ఎవరూ గుర్తు పట్టలేనంతగా మారి అభివృద్ధితో కళకళలాడడం ఖాయమని అంటున్నారు.

ఎడిటర్ : కె.సునీల్‌కుమార్




## పేరు, ఫొటోలు మార్చి.. బీమా పాలసీల సొమ్ము స్వాహా

### ఘరానా మోసగాడు చిల్లర వెంకటేశ్వరరావు అరెస్టు



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రముఖ విద్యాసంస్థల్లో ఇంజినీరింగ్, ఎంబీఏ చదివాడు. వ్యసనాలకు బానిసై, నేరాల బాట పట్టి చివరకు కటకటాల పాలయ్యాడు. విజయవాడ సైబర్ స్టేషన్‌లో నమోదైన కేసులో నిందితుడు చిల్లర వెంకటేశ్వరరావును పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడిపై గుంటూరు పట్టాభిపురం, నెల్లూరు వేదాయపాళెం, కృష్ణాజిల్లా కంకిపాడు, హైదరాబాద్‌లో బాచుపల్లి, అల్వాల్ స్టేషన్లలో కేసులు ఉన్నాయి. కోర్టులో హాజరుపరచగా ఈ నెల 25 వరకు న్యాయాధికారి రిమాండ్ విధించారు. కేసు వివరాలివీ..

**వ్యసనాలకు బానిసై... :** నెల్లూరుకు చెందిన చిల్లర వెంకటేశ్వరరావు విజయవాడ, రాజమహేంద్రవరాల్లో ఉద్యోగం చేశాడు. కొవిడ్ వేళ ఉద్యోగం పోవడంతో నెల్లూరు వెళ్లి.. అక్కడ కొన్నాళ్లు కారు డ్రైవర్‌గా పనిచేశాడు. జూదాలకు అలవాటుపడ్డాడు. ఫేస్‌బుక్‌లో రవి అనే వ్యక్తి పరిచయమై, ప్రైవేటు బీమాసంస్థలో పనిచేస్తున్నట్లు చెప్పాడు. పాలసీదారులకు ఫోన్ చేసి.. వారి నుంచి ప్రీమియం మొత్తాన్ని తమ ఖాతాల్లోకి వేయించుకునేందుకు ఇద్దరూ ప్రణాళిక రచించారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరానికి చెందిన ప్రొఫెసర్ శివరంగ ప్రసాద్‌కు ఫోన్ చేశారు. ఆయన అప్పటికి పపువా న్యూగినియాలో ఉన్నారు. ప్రొఫెసర్‌కు 18 జీవితబీమా పాలసీలు ఉన్నాయి. ఆయనకు వెంకటేశ్వరరావు ఫోన్ చేసి.. తాను బీమా సంస్థ ఉద్యోగినని పరిచయం చేసుకుని, ప్రీమియం చెల్లించాలని చెప్పాడు. దీంతో ఆయన రూ.50వేలు నిందితుడి ఖాతాకు పంపారు. తర్వాత మరోసారి రూ.3లక్షలు చెల్లించారు.

**పోర్ట్ ఇన్ ద్వారా మార్చుకుని.. :** మీకు బీమా కంపెనీల నుంచి రూ.50 లక్షల బోనస్ మంజూరైందని.. మీరు విదేశాలలో ఉన్నందున సిమ్ పనిచేయదని, పోర్టబులిటీ పెట్టుకోవాలని నిందితుడు సూచించాడు. దీంతో ప్రొఫెసర్ మొబైల్ నంబర్ పోర్టబులిటీ పెట్టుకున్నారు. ఆపరేటర్ నుంచి వచ్చిన కోడ్‌ను నిందితుడికి చెప్పడంతో.. అతను సిమ్‌ను తన పేరిట యాక్టివేట్ చేయించుకుని ఉపయోగించడం ప్రారంభించాడు. తర్వాత పాన్‌కార్డు, ఆధార్ కూడా తీసుకుని.. అందులో తన ఫొటో, పేరు చేర్చుకున్నాడు. వీటి ఆధారంగా ఆయన పాలసీలను తన పేరుపైకి మార్చుకున్నాడు.

**పాలసీలను సొమ్ము చేసుకున్నాడు.. :** ప్రొఫెసర్‌కు చెందిన 18 పాలసీలను సేకరించి.. 2023లో ఒకదానిని సరెండర్ చేసి, రూ.4 లక్షలు తీసుకున్నాడు. తర్వాత ఆయనకు ఉన్న హోంలోన్ మీద టాపప్ తీసుకున్నాడు. ప్రొఫెసర్ ఇంటర్నెట్ బ్యాంకింగ్ ఐడీ, పాస్‌వర్డ్‌లను కూడా తీసుకున్నాడు. టాపప్ ద్వారా వచ్చిన సొమ్ము రూ.10 లక్షలను డ్రా చేసుకుని తీసుకున్నాడు. గత ఏడాది పపువా న్యూ గినియా నుంచి శివరంగ ప్రసాద్ భారత్‌కు వచ్చారు.

**క్రెడిట్ కార్డులనూ వాడేశాడు.. :** హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ, ఎస్‌బీఐలలో ప్రొఫెసర్‌కు ఉన్న మూడు క్రెడిట్ కార్డులనూ నిందితుడు ఉపయోగించాడు. మొత్తం రూ.10 లక్షలు ఖర్చుచేశాడు. బిల్లులు చెల్లించట్లేదని రికవరీ ఏజెంట్లు నిలదీయడంతో అసలు విషయం వెలుగుచూసింది. ఈలోగా బీమా పాలసీల్లో పేరు మార్పు విషయం తెలియడంతో ప్రొఫెసర్.. నిందితుడిపై నెల్లూరులోని వేదాయపాళెం స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈలోపు మరో మూడు పాలసీలను సరెండర్ చేసి.. రూ.9.27 లక్షలను నిందితుడు సొమ్ము చేసుకున్నాడు. మిగిలినవాటిని సరెండర్ చేసేందుకు ప్రయత్నించగా.. తిరస్కరణకు గురయ్యాయి. దీంతో ప్రొఫెసర్ ఇటీవల విజయవాడ సైబర్‌క్రైమ్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదుచేశారు. మరో నిందితుడు రవి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

## తెలంగాణలో భారీ జీఎస్టీ కుంభకోణం.. నిందితుడి అరెస్టు




**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ భారీ జీఎస్టీ కుంభకోణాన్ని బయటపెట్టింది. సుమారు రూ.84.15 కోట్ల విలువైన ఐటీసీ మోసం జరిగినట్లు గుర్తించింది. ప్రధాన నిందితుడు, ఎస్‌కేజీ ట్రేడింగ్ కంపెనీ ప్రొప్రైటర్ సందీప్‌ను అధికారులు అరెస్టు చేశారు. నిందితుడు నకిలీ ఇన్వాయిస్‌ల ద్వారా ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ పొందినట్లు గుర్తించారు. సందీప్‌కు సంబంధమున్న ఇతర సంస్థల్లోనూ అక్రమాలు జరిగినట్లు తేలింది. ఈక్రమంలో వాటి రిజిస్ట్రేషన్లను అధికారులు రద్దు చేశారు. సందీప్‌ను జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించారు.

## నిజామాబాద్ జిల్లాలో ట్రావెల్స్ బస్సు బోల్తా..

### నలుగురి మృతి



**ఇందల్వాయి, విశ్వం వాయిస్ న్యూస్ :** నిజామాబాద్ జిల్లాలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఇందల్వాయి మండలం గన్నారం వద్ద జాతీయ రహదారిపై అర్ధరాత్రి 2 గంటల సమయంలో ట్రావెల్స్ బస్సు అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో నలుగురు మృతి చెందగా.. పలువురు గాయపడ్డారు. హైదరాబాద్ నుంచి బస్సు 22 మందితో నాగ్‌పూర్ వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. వెంటనే స్పందించిన సమీపంలోని టోల్‌ప్లాజా సిబ్బంది.. క్షతగాత్రులను ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. ప్రయాణికులంతా నిద్రలో ఉండగా ప్రమాదం చోటుచేసుకుందని.. అతి వేగమే ఈ ప్రమాదానికి కారణమని పోలీసులు చెప్పారు.

## ఎంతపని చేశావమ్మా..


### ముగ్గురు పిల్లలతో కలిసి బావిలో దూకిన మహిళ
### తల్లి, ఇద్దరు కుమార్తెల మృతి... కుమారుడు క్షేమం



**భూత్పూర్, విశ్వం వాయిస్ న్యూస్ :** భర్త చేసిన అప్పులు.. ఆయన తన మాట వినడం లేదనే మనస్తాపంతో భార్య క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయం ఆమెతోపాటు ఇద్దరు పిల్లల ఉసురు తీసింది. ఈ ఘటన మహబూబ్ నగర్ జిల్లా భూత్పూర్ మండలం వెల్కిచర్ల గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... గ్రామానికి చెందిన కుర్వకత్తే బీరయ్యతో మిడ్జిల్ మండలం బోయిన్‌పల్లికి చెందిన జంగమ్మ(35)కు 15 ఏళ్ల కిందట వివాహమైంది. బీరయ్య గొర్రెల కాపరిగా, తనకున్న ఐదెకరాల్లో వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. వీరికి జ్యోతి(15), శైలజ(11), జశ్వంత్(8) సంతానం. భూత్పూర్‌లోని ఎంజేపీ బాలికల విద్యాలయంలో జ్యోతి తొమ్మిది, శైలజ ఐదో తరగతి చదువుతున్నారు. జశ్వంత్ తల్లిదండ్రుల వద్దే ఉంటూ ప్రైవేట్ పాఠశాలలో మూడో తరగతి చదువుతున్నాడు. దంపతులిద్దరూ కలిసి ఇటీవల ఇంటికి మరమ్మతులు చేశారు. వాస్తుపూజ కోసం కుమార్తెలను ఆదివారం ఇంటికి తీసుకొచ్చారు. వరి పొలానికి సరిపడా నీరందకపోవడంతో బుధవారం బీరయ్య 2బోర్లు తవ్వించారు. నీరు పడకపోవడంతో గురువారం మరోటి వేయించేందుకు సిద్ధమయ్యారు. ఇంటి మరమ్మతులకు తోడు బోర్ల కోసం అప్పులు ఎక్కువ కావడంతో దంపతుల మధ్య గొడవ జరిగింది. కుటుంబం అప్పుల ఊబిలోకి వెళ్తోందని, భర్త మాట వినడం లేదని జంగమ్మ తీవ్ర మనస్తాపం చెందారు. పిల్లలతో కలిసి పొలం వద్దకు వెళ్లి బోరు వేయించొద్దని భర్తను చివరిసారిగా వేడుకున్నారు. వినకపోవడంతో పిల్లలతో సహా సమీపంలోని పాత బావిలో దూకారు. కుమారుడు ఎత్తున్న వైపు పడటంతో ప్రాణాలతో బయటపడ్డాడు. వెంటనే గ్రామంలోకి వెళ్లి స్థానికులకు చెప్పడంతో వారొచ్చి గాలింపు చేపట్టారు. అప్పటికే తల్లి, ఇద్దరు కుమార్తెలు చనిపోగా వారి మృతదేహాలను బయటకు తీశారు. ఘటనా స్థలాన్ని భూత్పూర్ సీఐ రామకృష్ణ, ఎస్సై చంద్రశేఖర్ పరిశీలించారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి మృతదేహాలను ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## ముగ్గురు బాలికలపై అత్యాచారం..

### నిందితుడికి మరణశిక్ష



**చెన్నై (తిరునెల్వేలి), విశ్వం వాయిస్ న్యూస్ :** తమిళనాడులో ముగ్గురు బాలికలపై అత్యాచారానికి పాల్పడిన వ్యక్తికి కోర్టు మరణశిక్ష విధించింది. తిరునెల్వేలి జిల్లా మేళపాళయం సమీపం అళగిరిపురం ప్రాంతానికి చెందిన ఆనంద్‌శేఖర్ (41) కూలీ. అతడు 2023లో 6, 7, 8 ఏళ్ల వయసున్న ముగ్గురు బాలికలను ఓ గదిలో బంధించి అత్యాచారానికి పాల్పడ్డాడు. బాలికల తల్లిదండ్రుల ఫిర్యాదుతో పోలీసులు నిందితుణ్ని అరెస్టు చేసి కేసు నమోదు చేశారు. ఈ కేసు విచారణ గురువారం తిరునెల్వేలి పోక్సో కోర్టులో ముగిసింది. నేరం రుజువు కావడంతో నిందితుడికి మరణశిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. బాధితురాళ్లకు రాష్ట్ర ప్రభుత్వం రూ.7 లక్షల చొప్పున పరిహారం అందజేయాలని ఆదేశించారు.

## కొండపల్లిలో భారీగా అల్ప్రాజోలం పట్టివేత



**కొండపల్లి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఎన్టీఆర్ జిల్లా కొండపల్లి ఐడీఏలో నార్కొటిక్స్ ఇంటెలిజెన్స్ బృందం తనిఖీలు చేపట్టింది. ఒక కంపెనీలో భారీగా అల్ప్రాజోలాన్ని గుర్తించారు. దాదాపు 200 కేజీల అల్ప్రాజోలాన్ని స్వాధీనం చేసుకుని.. కంపెనీని సీజ్ చేశారు. దీని విలువ దాదాపు రూ.47 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. అదనంగా 800 కిలోల ముడి పదార్థాలు.. 2860 లీటర్ల రసాయనాలను పట్టుకున్నట్లు చెప్పారు. ఈ డ్రగ్స్ రాకెట్‌లో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. 20 ఏళ్ల అనుభవం ఉన్న కెమిస్ట్ దీనికి మాస్టర్‌మైండ్‌గా ఉన్నట్లు గుర్తించారు.

# సకల శుభాలు కలగాలంటే.. ఉగాది ముందే ఇంటి నుంచి వీటిని తప్పక తొలగించండి.!

ఉగాది అంటే కొత్త ఆరంభానికి సంకేతం. అందుకే ఆ రోజు కొన్ని తప్పులు చేయకుండా ఉండటంతో పాటు, కొన్ని మంచి ఆచారాలను పాటించడం కూడా చాలా ముఖ్యం. ముఖ్యంగా ఉగాది పండుగకు ముందే ఇంటిని శుభ్రపరచి కొన్ని వస్తువులను తొలగించడం వల్ల సానుకూల శక్తి పెరుగుతుంది అని పెద్దలు చెబుతారు. ఏయే వస్తువులను ఇంటి నుంచి తొలగించాలో ఇప్పుడు తెలుసుకుందాం.

మనం కొద్ది రోజుల్లోనే పరాభవ నామ సంవత్సరంలోకి అడుగుపెట్టబోతున్నాం. ప్రతి కొత్త తెలుగు సంవత్సరాన్ని అందరూ ఆనందంగా, శుభంగా ప్రారంభించాలని కోరుకుంటారు. కొత్త సంవత్సరం మొత్తం సుఖసంతోషాలతో గడవాలని ఆశిస్తూ ఉగాది పండుగను ఘనంగా జరుపుకుంటారు. ఉగాది అంటే కొత్త ఆరంభానికి సంకేతం. అందుకే ఆ రోజు కొన్ని తప్పులు చేయకుండా ఉండటంతో పాటు, కొన్ని మంచి ఆచారాలను పాటించడం కూడా చాలా ముఖ్యం. ముఖ్యంగా ఉగాది పండుగకు ముందే ఇంటిని శుభ్రపరచి కొన్ని వస్తువులను తొలగించడం వల్ల సానుకూల శక్తి పెరుగుతుంది అని పెద్దలు చెబుతారు. ఇలా చేయడం వల్ల ఇబ్బందులు తగ్గి శుభఫలితాలు కలుగుతాయని విశ్వాసం.

ఉగాది ముందు ఇంటి నుంచి తప్పక తొలగించాల్సిన వస్తువులు

1. పాత, విరిగిపోయిన సామాన్లు

చాలా ఇళ్లలో పగిలిపోయిన అద్దాలు, విరిగిన వస్తువులు, పనిచేయని ఎలక్ట్రానిక్ సామాన్లు అలాగే ఉంచుతుంటారు. ఇవి ఇంట్లో ప్రతికూల శక్తిని పెంచుతాయని చెబుతారు. కాబట్టి ఉగాది ముందు ఇలాంటి పనికిరాని వస్తువులను తొలగించడం మంచిది.

2. పాత చెప్పులు, ఉపయోగం లేని దుస్తులు

ఇంట్లో ఉపయోగం లేని చెప్పులు, సరిపోని దుస్తులు, పాత వస్తువులు ఎక్కువగా




ఉండడం వల్ల స్థలం వృథా అవుతుంది. అంతేకాకుండా ఇవి ప్రతికూలతను కూడా పెంచుతాయని నమ్మకం. కాబట్టి అవసరం లేని వాటిని తొలగించడం మంచిది.

3. పూజ గది శుభ్రత

పూజ గది ఎప్పుడూ పవిత్రంగా, శుభ్రంగా ఉండాలి. వాడిపోయిన పూలు, విరిగిపోయిన దేవతా విగ్రహాలు వంటివి వెంటనే తొలగించి పూజ గదిని శుభ్రంగా ఉంచాలి. ఇలా చేస్తే ఇంట్లో సానుకూల శక్తి పెరుగుతుంది.

4. ఇంటి ముఖద్వారం పరిశుభ్రత

ఇంటి ముఖద్వారం శుభ్రంగా ఉండటం చాలా ముఖ్యం. ఇంటి ముందు మురికి లేదా చెత్త ఉంటే లక్ష్మీదేవి ఇంట్లోకి ప్రవేశించదని పెద్దలు చెబుతారు. కాబట్టి ఉగాది సందర్భంగా మామిడి తోరణాలు కట్టి, ముగ్గులు వేసి ఇంటి ముందు భాగాన్ని అందంగా అలంకరించాలి.

5. కర్టెన్లు, బెడ్ షీట్లు

ఇంట్లో ఉన్న కర్టెన్లు, బెడ్ షీట్లు, సోఫా కవర్లు ఎప్పుడూ శుభ్రంగా ఉండాలి. మురికిగా ఉంటే ఇంటి వాతావరణం కూడా ప్రతికూలంగా మారుతుంది. అందుకే ఉగాది ముందు వీటిని శుభ్రం చేయడం మంచిది.

6. పాత క్యాలెండర్లు, పనిచేయని గడియారాలు

కొత్త తెలుగు సంవత్సరం ప్రారంభమవుతున్నప్పుడు పాత క్యాలెండర్లు లేదా పనిచేయని గడియారాలను ఇంట్లో ఉంచకూడదు. ఇవి పురాతనతకు సూచికగా భావిస్తారు కాబట్టి తొలగించడం ఉత్తమం.


7. చెత్త, దుమ్ము

ఇంట్లో చెత్త, దుమ్ము పేరుకుపోవడం వల్ల ప్రతికూల శక్తి పెరుగుతుందని నమ్మకం. కాబట్టి ఉగాది ముందు ఇంటిని పూర్తిగా శుభ్రపరచి పరిశుభ్రంగా ఉంచాలి.

చివరగా.. ఇల్లు పరిశుభ్రంగా, సక్రమంగా ఉంటే మనసుకు కూడా ప్రశాంతత కలుగుతుంది. ఉగాది ముందు ఇంటిని శుభ్రం చేసి ఈ చిన్నచిన్న ఆచారాలను పాటిస్తే కొత్త తెలుగు సంవత్సరం సంతోషంగా, శుభంగా ప్రారంభమవుతుందని విశ్వాసం. ఇలా చేస్తే ఇంట్లో సానుకూల శక్తి పెరిగి సుఖసంతోషాలు నిండుతాయని పెద్దలు చెబుతారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

శనివారం, 14 మార్చి 2026

www.viswamvoice.com




### కల్తీ పాల ఘటన తర్వాత కూడా

# తీరు మారకపోతే ఎలా..?

- వైద్య విద్యార్థుల ఆరోగ్యమే రిస్క్ ఉంటె ఇలా? - మెడికల్ కాలేజీ హాస్టల్ కాంట్రాక్టర్ ధోరణిపై కలెక్టర్‌కి ఫిర్యాదు చేస్తాం
- ఇక్కడి సమస్యలపై చర్యలు తీసుకుని, సరిచేస్తాం - అవసరమైతే ముఖ్యమంత్రి దృష్టిలో పెడతాం
- మెడికల్ కాలేజీ హాస్టల్ సందర్శించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఉన్న మెడికల్ కాలేజీ విద్యార్థుల మెస్‌ని ఆకస్మిక తనిఖీ చేసారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ ఇప్పటికే ఒక పాలవ్యాపారి చేసిన తప్పిదం కారణంగా 12 మంది ప్రాణాలు కోల్పోయి, సదరు కుటుంబాలు ఎంతో బాధపడుతున్నాయని విచారం వ్యక్తంచేసారు. ఇంత జరిగినా సరే, పన్నీరు, స్వీట్ కార్న్, వంటివి ఫ్రీజర్ లో కాంట్రాక్టర్ దాచారంటే ఏమనాలని ఆయన ప్రశ్నించారు. దీన్ని బట్టి వైద్యం అందించే డాక్టర్లను కూడా హాస్పటల్‌కి పంపిచేయాలని అనుకున్నాడా ఈ కాంట్రాక్టర్ అని ఆయన అన్నారు. ఈ విషయాన్ని కలెక్టర్ కి నివేదిస్తామని ఆయన ప్రకటించారు. గర్ల్స్, బాయిస్ హాస్టల్స్ వార్డెన్ లకు కూడా సంపూర్ణ బాధ్యత ఉంది కదా అని ఎమ్మెల్యే వాసు ప్రశ్నించారు. కాంట్రాక్ట్ తీసుకున్న వ్యక్తి విద్యార్థులతో కమిటీ వేసి, మెనూ వారితోనే నిర్ణయించి, చేయాలని చెప్పామన్నారు. ఇంకా చిన్న చిన్న సమస్యలు కూడా విద్యార్థులు తమ దృష్టికి తెచ్చారని



ఆయన అన్నారు. గత ప్రభుత్వంలో కాంట్రాక్టర్ హడావిడిగా కాలేజీ పనులు చేసేస్తే కూటమి ప్రభుత్వం వచ్చాక ఎప్పటికప్పుడు తామంతా పర్యవేక్షించడం వలన ఈమాత్రం అయినా చేసుకోగలిగామని ఎమ్మెల్యే వాసు అన్నారు. మెస్ చార్జీలు ఎక్కువగా ఉన్నాయని, నాణ్యత బాగోలేదని విద్యార్థులు చెబుతున్నారని ఆయన అన్నారు. మాకు ప్రతిపక్ష పాత్ర ఇవ్వండి అని చెప్పేవాళ్ళు ఈ 20నెలల్లో ఎపుడైనా వచ్చి సమస్యలు తెలుసు కున్నారా అని ఎమ్మెల్యే వాసు నిలదీసారు. ఎంతసేపు పాల కల్తీ ఘటనలో మరణాలను రాజకీయం చేయడం తప్ప ఇలాంటి అనేక సమస్యలు ఎందుకు పట్టవని ఆయన ప్రశ్నించారు. ఆరోగ్యాన్ని కాపాడాల్సిన వైద్య విద్యార్థుల ఆరోగ్యమే రిస్క్‌లో ఉన్నట్లు తెలుస్తోందని ఆయన అన్నారు. ఇప్పటికే ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ చేసిన తప్పుకి బదిలీ చేసారని, కొత్త సూపరింటెండెంట్ వచ్చారని ఆయన గుర్తుచేసారు. అయితే పాత సూపరిండెంట్ హెచ్ డి ఎస్ ఖాతా నుంచి లక్షలకు లక్షలు దారిమళ్లించేశారని కొత్తగా తెల్సిందని ఎమ్మెల్యే వాసు అన్నారు. విచారణ చేయిస్తున్నామని, దీన్ని వదిలిపెట్టేది లేదని ఆయన స్పష్టం చేసారు. అక్కడ సరిచేస్తుంటే ఇక్కడ హాస్టల్ లో సమస్యలు చూస్తున్నామని, అధికారులు ఎవరికి వారు బాధ్యతతో పనిచేస్తే, తాను రావాల్సిన అవసరం , మాట్లాడాల్సిన అవసరం ఉండదని ఆయన అన్నారు. టీడీపీ నాయకులు, మహిళ నాయకురాళ్లు ఆయన వెంట ఉన్నారు.

## బిజెపి కార్యాలయంలో 'జనతా వారధి'

### ఎమ్మెల్సీ సోము వీర్రాజుకి వినతుల సమర్పణ

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** 'మీ సమస్య... మా బాధ్యత' అనే నినాదంతో ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తూ ప్రజా సమస్యల పరిష్కారం దిశగా భారతీయ జనతా పార్టీ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'జనతా వారధి' కార్యక్రమాన్ని స్థానిక క్వారీ ఏరియాలోని జిల్లా బీజేపీ కార్యాలయంలో 'జనతా వారధి గోదావరి



జోన్' కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వ హించారు. బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రజల నుండి వినతి పత్రాలు స్వీకరించారు. రాజా నగరం మండలం వెలుగుబంద ఆర్టీసీ బస్సు సమస్య గురించి ప్రజలు విన్నవించారు. టిడ్కో నివాసాలకు డబ్బులు కట్టించుకొని ఇంకా ఇళ్ళు ఇవ్వ కుండా జాప్యం చేస్తున్నారని ఇవ్వడం లేదని పిర్యాదు చేసారు. స్వపిడిం గొయ్యి చెరువుగట్టు ఏరియా, హుకుం పేట రోడ్ల సమస్య గురించి విన్నవిం చారు. గోశాల షెడ్ల పథకం గురించి పలువురు విన్నవించారు. మొత్తం మీద 40 సమస్యలు జనతావారధిలో వచ్చాయి. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జనతావారధి ఒక వినూత్న కార్యక్రమంగా కొనసాగుతోందని ఎమ్మెల్సీ సోము వీర్రాజు తెలిపారు. ప్రజాసేవే పరమావధిగా, ప్రతి సమస్యకు పరి ష్కారం చూపే దిశగా నిరంతరం భార తీయ జనతా పార్టీ కృషి చేస్తుంద న్నారు. ఎప్పటికప్పుడు వచ్చిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించేలా చూస్తామని అన్నారు. జనతా వారధి జోన్ కన్వీనర్ బొమ్ముల దత్తు, జనతా వారధి జిల్లా కన్వీనర్ శివరామరాజు, కో కన్వీనర్ బండి సత్య ప్రసాద్, బిజెపి రాష్ట్ర నాయకులు రేలంగి శ్రీదేవి, రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ యానాపు ఏసు, వై మీనాక్షి, పార్టీ జిల్లా కార్యదర్శి స్వామి సూరి కిరణ్, కాలెపు సత్యసాయి రామ్, మీడియా కన్వీనర్ వీరా వీరాంజనేయులు తగరం సురేష్, అతిరం ,జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ సెమిస్టర్ పరీక్షల్లో రాజీవ్ గాంధీ కళాశాల విద్యార్థుల ప్రతిభ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం నిర్వహించిన డిగ్రీ 5వ సెమిస్టర్ పరీక్షల్లో రాజీవ్ గాంధి. డిగ్రీ కళాశాల విద్యార్థులు 99.2 శాతం ఉత్తీర్ణత సాధించారని కళాశాల ప్రిన్సిపల్ ఎన్.మేరీ జాన్స్ రోసెట్, తెలిపారు.విశిష్ట కోర్సులుగా పరిగణిస్తూ దిగ్విజయంగా నడుపుతున్న బీఎస్సీ సైన్స్ ఫుడ్ అండ్ టెక్నాలజీ కోర్సులో 99.5 శాతం, బీఎస్సీ ఫోరెన్సిక్ సైన్సులో 99.2 శాతం వీజయం సాధించారని తెలియచేశారు.ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ జి.వి.హర్షకుమార్, డైరెక్టర్లు జి.వి.సుందర్,అంకిత జైన్ విద్యార్థులను,అధ్యాపక బృందాన్ని అభినందించారు.డైరెక్టర్ అంకిత జైన్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును సెక్యూర్ చేసే కొత్త కోర్సులను అందించే ఘనత ఎప్పుడూ తమ కాలేజీదని అన్నారు.వాటిలో బీఎస్సీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ,క్వాంటమ్ టెక్నాలజీ,డేటా సైన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్,మెడికల్ లాబ్ టెక్నాలజీ,బీకామ్ బిజినెస్ ఎనలిటిక్స్, ఉన్నాయని పేర్కొన్నారు. సెమిస్టర్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు అందరూ ఇంటర్న్ షిప్ తోపాటు వివిధ ఎం.ఎన్.సి కంపెనీల్లో ప్లేస్మెంట్లు పొందారని డైరెక్టర్ అంకిత జైన్ తెలియచేశారు.

### జాతీయ టేబుల్ టెన్నిస్ పోటీలకు

## రాజమండ్రి మహిళ వైష్ణవి సూర్య



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఈనెల 14 నుండి 21 వరకు ఇండోర్‌లో జరుగుతున్న 87వ జాతీయ సీనియర్ టేబుల్ టెన్నిస్ పోటీలకు రాజమండ్రి గౌతమి టేబుల్ టెన్నిస్ అకాడమీ క్రీడాకారిణి వై.వైష్ణవి సూర్య ఎంపిక అయింది. రాష్ట్రంలో జరిగిన అనేక ర్యాంకింగ్ పోటీలలో పాల్గొని విజయం సాధించి పొందిన పాయింట్ల ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీనియర్ మహిళల జట్టులో స్థానం కైవసం చేసుకుంది. ఈ ఘనత సాధించిన వైష్ణవి సూర్యను తూర్పుగోదావరి టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు జెవివి అప్పారెడ్డి, కోశాధికారి కె.సత్యనారాయణ (భీము), కోచ్ అండ్ కార్యదర్శి వి. టి. వి. సుబ్బారావు మరియు ఇతర కార్యవర్గ సభ్యులు, క్రీడాకారులు అభినందిస్తూ జాతీయ పోటీలలో కూడా ఉత్తమ ప్రతిభను కనబరిచి అకాడమీ లోని ఇతర క్రీడాకారులకు స్ఫూర్తి అందించడమే గాక, నగరానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని శుభాకాంక్షలు తెలియజేశారు.

## కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్.మాధవ్ ఆదేశాలతో ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా కవయిత్రి అట్లూరి మొల్ల మాంబ జయంతిని బిజెపి ఓబీసీ మోర్చా తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు మరుకుర్తి నరేష్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో రాజమండ్రి రూరల్ రెండవ మండలం ధవలేశ్వరం గ్రామంలో ఉన్న కుమ్మరవీధి లో శాలివాహన సంఘ సభ్యుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ యానాపు ఏసు పాల్గొని మాట్లాడుతూ మట్టి మన సంస్కృతి మట్టి మన జీవనం అని ఆ మట్టిని కళాకృతిగా మార్చి సమాజానికి అవసరమైన పాత్రలను గృహపకరణాలను అందించిన గొప్ప సంప్రదాయం వృత్తి కుమ్మరి వృత్తి అని ఆ వృత్తిలో పుట్టిన మాణిక్యం కవయిత్రి మల్లమాంబ అని అన్నారు. మరుకుర్తి నరేష్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ, మట్టిలో మన పూర్వీకుల గౌరవం, సంస్కృతి, జీవనతత్వం దాగి ఉంది అని భారతీయ జనతా పార్టీ నమ్ముతుంది అన్నారు, అలాంటి గొప్ప సంప్రదాయం నుంచి వెలుగొందిన మహా కవయిత్రి అతుకూరి మొల్లమాంబ అని తెలుగు సాహిత్యానికి ఆమె అపారమైన సేవ చేశారు అని, సాధారణ కుమ్మరి కుటుంబంలో జన్మించి కేవలం దైవ చింతనతో జ్ఞానాన్ని పొంది మొల్ల రామాయణం రచించి రామాయణాన్ని ప్రజలకు మరింత దగ్గర చేశారని ఆమె ప్రతిభ భారతీయ సమాజానికి గర్వకారణం అన్నారు, రాష్ట్ర శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ పందురి అప్పారావు పాల్గొని మాట్లాడుతూ, కవయిత్రి మల్లమాంబ కుమ్మరి సామాజిక వర్గంలో పుట్టి ఈ సామాజిక వర్గానికి గౌరవం తెచ్చింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓ బి సి ఇంచార్జ్ పైలా సుభాష్ చంద్రబోస్, కాలెపు సాయిరాం, ఎన్.వి.బి.ఎన్.ఆచారి, శ్రీకాకుళపు దుర్గాప్రసాద్, గుజ్జుల సూరిబాబు, గుర్రాల వెంకట్రావు, ఒంటెద్దు స్వామి, వంకధారి కుబేరరావు తదితరులు పాల్గొన్నారు.

## పదోతరగతి విద్యార్థులకు పరీక్షల మెటీరియల్ పంపిణీ చేసిన చిన్న వెంకన్నబాబు

**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** కోరుకొండ మండలంలోని గాడాల జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, భాను పబ్లిక్ స్కూల్ పదోతరగతి విద్యార్థిని విద్యార్థులకు గాడాల శ్రీమాన్ మహాలక్ష్మి సమేత చిన్న వెంకన్నబాబు పీఠాధిపతి చిన్న వెంకన్నబాబు చేతుల మీదుగా పరీక్షల మెటీరియల్ అందజేశారు. శుక్రవారం గాడాల జిల్లా



ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల, భాను పబ్లిక్ స్కూల్ లలో సుమారు 200 మంది విద్యార్థులకు పరీక్షల మెటల్ అట్టలు, పెన్నులు, పెన్సిల్, ఎరేజర్స్ అందజేశారు. ఈ సందర్భంగా పీఠాధిపతి చిన్న వెంకన్నబాబును ఉపాధ్యాయ సిబ్బంది, పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు అభినందించారు. ఈ సందర్భంగా చిన్న వెంకన్నబాబు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు కలియుగ దైవం వెంకటేశ్వరస్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని, విద్యార్థుల ప్రశ్నలను చక్కగా అవగతం చేసుకొని, చక్కటి సమాధానాలు వ్రాస్తూ ఉన్నత శ్రేణిలో విజయం సాధించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కెవిఎస్ఎస్ ఆర్కె కుమార్, జక్కంపూడి సత్యనారాయణ, ఏ శ్రీనివాసరావు, ఎన్ సుబ్బారావు, ఎన్డీఏ నాయకులు పడాల పండు, భాషా సత్యనారాయణ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం

### ఎంఈఓ కుశ లోవదొర



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** ఈనెల 16వ తేదీ నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు జరగనున్న పదోవ తరగతి పరీక్షలకు అన్నిఏర్పాట్లు పూర్తి చేసామని మండల విద్యాశాఖఅధికారి టి.కుశ లోవ దొర తెలిపారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ కోరుకొండ మండలంలోని ఆరు పరీక్ష కేంద్రాలలో 1,158 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారన్నారు. పరీక్షల నిర్వహణ నిమిత్తం 6గురు చీఫ్ సూపర్నెంట్స్, 6 డిపార్ట్మెంట్ ఆఫీసర్స్, ఇన్విజిలేషన్,ఇతర సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. ఆరు పరీక్ష కేంద్రాల నందు ఫర్నిచర్, మంచినీళ్లు,కరెంట్,బాత్రూం సదుపాయాలు అన్ని ఏర్పాట్లు చేసామన్నారు. విద్యార్థుల పరీక్షలకు సకాలంలో హాజరై, ఎటువంటి ఆందోళన చెందకుండా పరీక్షలు ప్రశాంతంగా రాసి, ఉన్నత శ్రేణి ఉత్తీర్ణత సాధించాలన్నారు.

## దళిత సేవకుడు కప్పల సతీష్ ప్రసాద్‌కు సత్కారం

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మొట్టమొదటి తెలుగు దళిత కవి కుసుమ ధర్మన్న జయంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం దళిత సేవకుడు కప్పల సతీష్ ప్రసాద్ కు సత్కారం జరిగింది. అంబేద్కర్ మెమోరియల్ ఫ్రెండ్ సర్కిల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఈ కార్యక్రమం నిర్వహించారు. గోకవరం బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ మెమోరియల్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవాధ్యక్షులు బద్దె జార్జి ఆంటోనీ,



అధ్యక్షులు నక్కా సోమేశ్వరరావు, ఉపాధ్యక్షులు కుసుమ సాయిబాబు, జాయింట్ సెక్రెటరీ కూరగంట్ల శ్యామ్ కుమార్, కొంకి రమేష్, సరస్వతి రావు, యు.చందర్రావు, సిహెచ్ కృష్ణరత్నం, సిహెచ్ ప్రభాకర్ రావు పాల్గొని కప్పల సతీష్ ప్రసాద్ ను సత్కరించారు. ఈ సందర్భంగా కుసుమ ధర్మన్న రచనలను జ్ఞాపకం చేసుకున్నారు. మాకొద్దీ నల్ల దొరతనం, హరిజన శతకం వంటి గొప్ప పుస్తకాలు ఆయన రచించారని పేర్కొన్నారు. స్వతంత్ర సమరయోధులుగా ఎన్నో పోరాటాలు చేశారని కొనియాడారు.

### రైతులు దీర్ఘకాలం ఆదాయాన్ని ఇచ్చే

## పామాయిల్ తోటలు పెంచండి : రిణి

### యూరియాపై రభస - 3.60 కోట్లతో నరసన్న రోడ్డు విస్తరణకు ప్రతిపాదన




**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** మామిడి, జీడిమామిడి తోటల రైతులు ఇటీవల నాలుగైదు ఏళ్ల నుండి ఆదాయం లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అటువంటి రైతులు దీర్ఘకాలం ఆదాయాన్నిచ్చే పామాయిల్ వైపు మగ్గుచూపితే అధిక లాభాలు పొందచ్చని మండల ఉద్యానశాఖ అధికారిణి రిణి అన్నారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు వుల్లి సూర్యకుమారి బుజ్జిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో వివిధశాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రిణి మాట్లాడుతూ ప్రస్తుతం మామిడికాయలకు ఎటువంటి వ్యాధి సోకకుండా నాణ్యత పెంచే విధంగా ప్రభుత్వం కవర్లను 50 శాతం రైతుపై ఇస్తుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గత నాలుగైదు ఏళ్ల నుండి మామిడి,జీడిమామిడి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అటువంటి రైతులు ప్రభుత్వం 100% రాయితీపై ఇస్తున్న పామాయిల్ తోటలతో పాటు అంతర్ పంటలుగా కోకో, వక్క పెంచి అధిక లాభాలు పొందాలన్నారు. ప్రభుత్వం కూరగాయలు పంటలను ప్రోత్సహించడానికి పందిరి తోటలకు, నేల తోటలకు రాయితీ ఇస్తుందన్నారు. రోడ్డు భవనాలశాఖ అధికారి వీరన్నబాబు మాట్లాడుతూ కోరుకొండ ఆర్టిసి కాంప్లెక్స్ నుండి దేవుడి కోనేరు వరకు 12 మీటర్ల వెడల్పుతో రోడ్డు విస్తరించడానికి సుమారు 3.60 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపమన్నారు. మొక్కజొన్న,టొబాకో వంటి రైతులకు ప్రభుత్వం సరిపడా యూరియా అందించడం లేదని వ్యవసాయశాఖ అధికారులపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలో వేసవిలో త్రాగునీటికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా, ముందస్తుగా అన్ని చర్యలు చేపట్టామని ఆర్డబ్ల్యూఎస్ అధికారి రామకృష్ణ తెలిపారు. కోరుకొండ, కోటి కేశవరం పిహెచ్సి వైద్యాధికారులు మాట్లాడుతూ 14 నుండి 15 సంవత్సరాల లోపు ఆడపిల్లలకు గర్భాశయ వ్యాధులు సోకకుండా సర్వేకల్ వ్యాక్సిన్ ప్రతిరోజు అందుబాటులో ఉంచుతున్నా మన్నారు. ఈ సర్వసభ్య సమావేశానికి గత రెండు సమావేశాల నుంచి చాలామంది అధికారులు అందుబాటులో ఉండటం లేదు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బత్తిన అశోక్ కుమార్, తాసిల్దార్ సుగుణ, జడ్పిటిసి కర్రి నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ బోరుసు నాగమణి, డిప్యూటీ ఎంపీడీవో ప్రతాప్, ఏవో సామ్యూల్, సర్పంచులు నక్కా రాంబాబు, కడియాల పాపారావు కర్రి లక్ష్మీసరోజ గణేష్, జాజుల రాము, వెంటపాటి దుర్గారావు, ఎంపీటీసీలు, సెక్రటరీలు పాల్గొన్నారు.

### అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్

## మూడవ విడత కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బత్తుల



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అన్నదాత సుఖీభవ పియం కిసాన్ 2025 - 26 మూడవ విడత కార్యక్రమాన్ని సీతానగరం మండల కేంద్రం మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు అన్నదాత సుఖీభవ పీఎం 2025 - 2026 మూడో విడత కార్యక్రమాన్ని రఘుదేవపురం సొసైటీ చైర్ పర్సన్ కవల గంగారావు నేతృత్వంలో రాజానగరం నియోజకవర్గ జనసేనా పార్టీ ఎమ్మెల్యే బత్తుల రామకృష్ణ,రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలరామకృష్ణ మాట్లాడుతూ రైతుని రాజును చేస్తామని ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం వందశాతానికి వందశాతం పనిచేసిందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ రైతుల కోసం అహర్నిశలు పనిచేస్తున్నారని అన్నారు. సూపర్ సిక్స్ పథకంలో భాగంగా ప్రతి సంవత్సరం రైతు ఖాతాలో 20 వేల రూపాయలను మూడు దఫాలుగా ఇప్పటికే జమ చేయడం జరిగిందని అన్నారు. దాంతో రైతు ఎంతో ఆనందంగా వ్యవసాయంలో ముందుకు సాగుతున్నాడని అన్నారు. గత వైకాపా పాలనతో పోలిస్తే కూటమి ప్రభుత్వంలో ఎలాంటి అల్లర్లు,ఇసుక దోపిడీ, మట్టి దోపిడీ లేదని అన్నారు. గత ప్రభుత్వంలో ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేవారని కూటమి ప్రభుత్వంలో ప్రజలు తమ సమస్యలను నేరుగా చెప్పుకుంటున్నారని అన్నారు. సమస్యల పరిష్కరించే దిశగా ప్రభుత్వ నాయకులు పనిచేస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి రైతులకు కావలసినంత రెండు పంటల నీరు,సబ్సిటీ ద్వారా పనిముట్లు,ఎరువులు పుష్కలం గాదొరుకుతున్నా యని అన్నారు. గత ప్రభుత్వంలో మాదిరిగా నేటి కూటమి ప్రభుత్వంలో రైతుల ఆత్మహత్యలు లేవని అన్నారు. గతంలో రైతులు ధాన్యం వైకాపా ప్రభుత్వానికి అమ్మకాలు జరపగా డబ్బులు కోసం కొన్ని నెలలపాటు ఎదురు చూసి మరింత అప్పుల్లో రైతులు కూరుకు పోయేవారని నేటి కూటమి ప్రభుత్వంలో ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లో రైతు ఖాతాలో డబ్బులు జమ అవుతున్నాయని అన్నారు. పథకాలను పారదర్శకంగా అమలు చేయాలంటే ఒక కూటమి ప్రభుత్వం వల్ల మాత్రమే సాధ్యమవుతుందని బలరామకృష్ణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఎస్ భాస్కర్ రెడ్డి,తాసిల్దార్ ఏ శ్రీనివాస్, ఎంపీడీవో ఎం భారతి,రాపాక వెంకటలక్ష్మి, మట్ట వెంకటేశ్వరరావు, కారిచర్ల విజయ శంకర్,మద్దాల యేసు పాదం,మద్దాల కొండలరావు ,మాట్టాడి వెంకటరమణ,సీఈఓ గెడ్డం ప్రసాద్,కందిగట్ల అరుణకుమారి తదితర కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అన్నదాతల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వ పాలన

**అన్నదాత సుఖీభవ, ఇన్పుట్ సబ్సిడీలు, ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే నగదు జమతో వ్యవసాయాన్ని పండగగా మార్చాం**
**ఆత్రేయపురంలో జరిగిన అన్నదాత సుఖీభవ మూడో విడత పంపిణీలో ఎమ్మెల్యే బండారు**
**రూ.12.94 కోట్ల నమూనా చెక్కును రైతులకు అందించిన ఎమ్మెల్యే – డిమాండ్ ఆధారిత పంటలపై రైతులు దృష్టి పెట్టాలని సూచన**

**ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** అన్నదాతల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. శుక్రవారం పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ మూడవ విడత పంపిణీలో భాగంగా ఆత్రేయపురంలో జరిగిన సభలో డిఎల్‌డిఓ రాజేశ్వరరావు, ఆకుల రామకృష్ణ అయన పాల్గొని ప్రసంగించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం నిధుల విడుదల సందర్భంగా ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగాలను తిలకించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని పేర్కొన్నారు. గోదారమ్మ దయవల్ల మన ప్రాంతమంతా సస్యశ్యామలంగా ఉంటుందన్నారు. పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ మూడవ విడతలో భాగంగా కొత్తపేట నియోజకవర్గంలో నేడు 23,085 మంది అన్నదాతల ఖాతాల్లో రూ.12.94 కోట్లను ప్రభుత్వం జమ చేసిందని తెలిపారు.కొత్తపేట మండలంలో 6516మంది అన్నదాతలకు రూ.3.57కోట్లు, ఆత్రేయపురం మండలంలో 5,258 మందికి రూ.3.03కోట్లు, రావులపాలెం మండలంలోని 5,018మంది అన్నదాతలకు రూ.2.72 కోట్లు,ఆలమూరు మండలంలో 6293 మంది అన్నదాతలకు రూ.3.62 కోట్లు జమవుతుందన్నారు. పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ మొదటి విడతలో భాగంగా నియోజకవర్గంలో రూ.16.11 కోట్లు, రెండవ విడతలో భాగంగా రూ.15.26 కోట్లు రైతులు ఖాతాల్లో జమ అయ్యాయని పేర్కొన్నారు. రైతులు సేంద్రియ వ్యవసాయం మీద, డిమాండ్ ఆధారిత పంటల సాగు మీద దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. వైసీపీ పాలనలో రైతులు పడ్డ కష్టాలు అన్ని ఇన్ని కావన్నారు. రైతు భరోసా పేరుతో ఏడాదికి ఒకే దఫాలో రూ.12,500 ఇస్తామని హామీ ఇచ్చి 3 దఫాల్లో కలిపి రూ.7,500 మాత్రమే ఇచ్చారని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో పీఎం కిసాన్ కింద ఏడాదికి రూ.6వేలు అందిస్తుంటే.. దేశంలో ఎక్కడా లేని విధంగా కూటమి ప్రభుత్వం రూ.14వేలు కలిపి మొత్తం ఏడాదికి రూ.20,000 ఇచ్చి తమది రైతు పక్షపాత ప్రభుత్వమని నిరూపించుకున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 46,85,838 మంది రైతులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని తెలిపారు. రైతులకు కూటమి ప్రభుత్వం అన్ని రకాలుగా దన్నుగా ఉంటుందన్నారు. రాయితీలపై వ్యవసాయ పరికరాలు ఇచ్చి సాగు రంగంలో సాంకేతికత జోడిస్తున్నామని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రైతు కల్లంలో ధాన్యం అమ్మగానే 24 గంటల్లో నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామన్నారు.గత వైసీపీ ప్రభుత్వంలో ఈ డబ్బులు రావడానికి సుమారు ఆరు నెలలు పట్టేదని గుర్తు చేశారు. 2026-27 రాష్ట్ర బడ్జెట్ లో వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ. 53,752.12 కోట్లు కేటాయించి ప్రభుత్వానికి రైతుల పట్ల ఉన్న చిత్తశుద్ధిని నిరూపించుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్తపేట మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ నిలిపివేత



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** కొత్తపేట సబ్‌స్టేషన్ (33/11 కేవి) పరిధిలో రేపు (శనివారం) అత్యవసర నిర్వహణ పనులు చేపట్టనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. సబ్‌స్టేషన్‌లో నూతనంగా 'బ్రేకర్ ఎరక్షన్' పనులు జరుగుతున్న కారణంగా మండలంలోని పలు గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని పేర్కొన్నారు.

**అంతరాయం కలిగే ప్రాంతాలు :** కొత్తపేట పట్టణంతో పాటు కేదార్లంక, నారాయణలంక, వాడపాలెం, బండారుపేట, చిన్నమెరక, పెద్దమెరక, మద్దులమెరక,పనసలదొడ్డి, చిన్నగులపాలెం,పెద్దగులపాలెం, బోడిపాలెం, మందపల్లి,ఏనుగుమహాల్, కంద్రిగ, అవిడి, పలివెల మరియు గంటి గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోనుంది. సమయం శనివారం ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 3:00 గంటల వరకు పనులు పూర్తయిన వెంటనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తామని, వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె. రాంబాబు ఒక ప్రకటనలో తెలియజేశారు.

**జాతరకు వచ్చే భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు తలెత్తకుండా**

## తగిన ఏర్పాట్లు చేయాలి


**ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, డిఎస్పీ సుంకర మురళీ మోహన్**




**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** కూటమి ప్రభుత్వ హయంలో చింతలూరు నూకాలమ్మ ఆలయ అభివృద్ధి వేగవంతం ఆలయంలో రూ.1.18 కోట్లతో నిర్మించిన రెండు రాజగోపురాలతో పాటు, వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు ఉభయగోదావరి జిల్లాలో అత్యంత ప్రముఖమైన చింతలూరు నూకాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలకు లక్షలాదిగా తరలివచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కొత్తపేట ఎమ్మెల్యే ఆదేశించారు. దేవస్థానంలో నూతనంగా నిర్మించిన రాజగోపురాలు, పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, దేవస్థాన ప్రాంగణంలో వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే బండారు, జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్, కొత్తపేట డిఎస్పీ సుంకర మురళి మోహన్, ఎంపీడీవో రాజు, ఎమ్మార్వో కేజే ప్రకాష్ బాబు తదితరులతో కలిసి పాల్గొన్నారు. మొదటగా దాతల సహకారంతో రూ.80 లక్షల నిధులతో నిర్మించిన తూర్పు, పడమర రాజగోపురాలను, రూ.5లక్షల దేవస్థానం నిధులతో నిర్మించిన 5 షెడ్లను, రూ.9 లక్షల దేవస్థానం నిధులతో కొనుగోలు చేసిన జనరేటర్ ను, రూ.24 లక్షలతో స్వచ్ఛ భారత్ స్కీము ద్వారా నిర్మించిన 24 టాయిలెట్స్ ను ఎమ్మెల్యే బండారు ప్రారంభించారు. అనంతరం సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతలూరు నూకాలమ్మ ఆలయంలో దేవస్థానం నిధులు, దాతల సహకారంతో గత రెండేళ్లలో అద్వితీయమైన అభివృద్ధి జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా దాతల సేవలను కొనియాడారు. ఈ మధ్య ఆలయంలో నూతనంగా తీసుకుని వచ్చిన నెల రోజులు పాటల ద్వారా రూ.70 లక్షల వరకూ ఆదాయం దేవస్థానానికి లభించిందని తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. మరీ ముఖ్యంగా భక్తులకు క్యూలైన్లు, త్రాగునీటి ఏర్పాట్లు పటిష్టంగా చేయాలన్నారు. శానిటేషన్ విషయంలో శ్రద్ధ చూపించాలన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు దర్శనం సమయంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలన్నారు.అనంతరం నూకాలమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించరు, రచయిత సూర్య ఆకుల అమ్మవారిపై రచించి, వీడియోగా రూపొందించిన గీతాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నదాతకు ఆర్థిక భరోసా

**రూ.14.9 కోట్లు,24,137 రైతు కుటుంబాలకు అన్నదాత సుఖీభవ –పీఎం కిసాన్ నిధులు**
**రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది– ఎమ్మెల్సీ రాజశేఖర్**
**రైతుల కళ్లలో ఆనందం చూడడమే ప్రభుత్వ ధ్యేయం– వాసంశెట్టి సత్యం**



**కె.గంగవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి, రైతు కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే దిశగా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం తెలిపారు. రామచంద్రపురం నియోజకవర్గం కే.గంగవరం మండలం దంగేరు గ్రామంలో నిర్వహించిన అన్నదాత సుఖీభవ--పీఎం కిసాన్ మూడో విడత నిధుల పంపిణీ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రి శ్వంత్ రాయ్, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రూ.14.9 కోట్ల నిధులను 24,137 రైతు కుటుంబాలకు అందజేశారు. అనంతరం జరిగిన సభలో నాయకులు రైతులను ఉద్దేశించి ప్రసంగించారు.

**రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్**

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు అన్నదాత సుఖీభవ–పీఎం కిసాన్ నిధులు పంపిణీ చేయడం ప్రభుత్వం నిబద్ధతను చాటుతోందన్నారు. రైతు కుటుంబాలు సంతోషంగా ఉండటం, వారి కళ్లల్లో ఆనందం చూడడమే ప్రభుత్వ అసలు ధ్యేయమన్నారు. రైతులు ఈ నిధులను వ్యవసాయ పెట్టుబడులుగా వినియోగించుకొని పంటల ఉత్పత్తిని పెంచాలని సూచించారు. వ్యవసాయ రంగం బలోపేతం కావడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత బలపడుతుందని తెలిపారు.

**రైతు సంక్షేమానికి ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తోంది : వాసంశెట్టి సత్యం**

కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కృషితో నియోజకవర్గంలో రైతులకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అందుతున్నాయని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తోందన్నారు. ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్యత ఇస్తూ రైతులు పర్యావరణానికి అనుకూలమైన పద్ధతుల్లో సాగు చేయాలని సూచించారు. రైతాంగం బలపడితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత రాయ్ మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతన్నను ఆదుకునేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పని చేస్తున్నాయన్నారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించే విధంగా, రైతులకు ఆర్థిక వెన్నుదన్నులా మార్కెట్ యార్డులను తీర్చిదిద్దామని అన్నారు. గత ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని విమర్శించారు. జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూ. చా తప్పకుండా అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రైతుల కుటుంబాల్లో ఆనందం నింపేందుకు మరిన్ని పథకాలు అమలు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం అన్నదాత సుఖీభవ– పీఎం కిసాన్ అమలు చేయడం పట్ల అన్నదాతలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ దడాల నాగార్జున, వ్యవసాయ శాఖ ఏడి నాగకుమార్, ఏవోలు మణిదీప్, సద్గురుమూర్తి, స్వచ్ఛాంధ్ర డైరెక్టర్ సలాది రమేష్, ఏఎంసీ డైరెక్టర్లు, ఎంపీపీ నాగమణి, కూటమి పార్టీ నాయకులు, పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

## రూ.4.10 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

**మంత్రి సుభాష్ కృషితో అభివృద్ధి వేగవంతం**
**కె.గంగవరం మండలంలో బిటి రోడ్లకు శంకుస్థాపన చేసిన కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం**



**కె.గంగవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం అన్నారు. కె.గంగవరం మండలంలో రూ.4.10 కోట్ల వ్యయంతో నిర్మించనున్న రెండు బిటి రోడ్లకు ఆయన శుక్రవారం ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, జనసేన ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, కూటమి పార్టీ నాయకులుతో కలిసి శంకుస్థాపన చేశారు. రూ.3 కోట్ల వ్యయంతో నిర్మించనున్న కోటిపల్లి - పిల్లంక రోడ్డు, రూ.1.10 కోట్లతో నిర్మించనున్న పామర్రు - ఉట్రుమిల్లి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ రామచంద్రపురం నియోజకవర్గంలో ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కృషి వల్ల నియోజకవర్గానికి భారీ స్థాయిలో నిధులు రావడం సాధ్యమైందన్నారు. గత 20 నెలల్లోనే సుమారు రూ.220 కోట్లకు పైగా నిధులు రప్పించి నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు చేపట్టారని పేర్కొన్నారు. రోడ్లు, తాగునీరు, మౌలిక వసతుల అభివృద్ధి ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పంపన నాగమణి, స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ సలాది రమేష్, అమలాపురం పార్లమెంట్ కార్యదర్శి సిర్రా సురేష్, రేవు శ్రీను, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నదీ కోత నివారణకు పటిష్ట చర్యలు

**రాజవరంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**



**ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆత్రేయపురం మండలం రాజవరంలో గోదావరి నదీ కోతకు గురవుతున్న లంక పొలాలను శుక్రవారం ఎమ్మెల్యే బండారు పరిశీలించారు. రైతులతో మాట్లాడి సమస్య పూర్వాపరాలను తెలుసుకున్నారు. గతంలో ఇక్కడ మట్టి తవ్వకాలు జరగడం వల్ల నేల వదులై పొలాలన్నీ కోతకు గురవుతున్నాయని రైతులు ఆయన వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. కోట్లాది రూపాయల విలువచేసే భూములు గోదావరిలో కలిసిపోతున్నాయన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నదీ కోతను అరికట్టడానికి పటిష్టమైన చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. గ్రోయిన్ల నిర్మాణానికి రూ.38 కోట్లు 50 లక్షలు అవసరమవుతాయని అధికారులు తెలిపారు. ఈ అంశాన్ని ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు, సంబంధిత మంత్రి దృష్టికి తీసుకుని వెళ్లినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రతిపాదనలు ఆమోదం పొందగానే గ్రోయన్ల నిర్మాణానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బండారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాడపల్లి దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్ రాజు) ఆత్రేయపురం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కూసంపూడి రామకృష్ణంరాజు (తాడిపూడి బాబు) ముళ్ళపూడి భాస్కరరావు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**అందరినీ సంపూర్ణ అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే**

## అక్షరాంధ్ర ప్రధాన లక్ష్యం

**ఎంపీడీఓ రాజేశ్వరరావు**



**కాట్రేనికోన, విశ్వం వాయిస్ న్యూస్ :** ఈరోజు అందరు అంగన్వాడీ టీచర్స్, వీవోఏ లు అందరితో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో 15.03.26 తేదిన జరుగు అక్షరాంధ్ర (ఉల్లాస్) అభ్యాసకులకు నిర్వహించే ఫైనల్ ఎగ్జామ్స్ లో తీసుకోవలసిన సూచనలు, విధి విధానాలు తెలియజేయడం జరిగింది. మరియు ఎగ్జామ్ మెటీరియల్ అందజేయడం జరిగింది.సదరు కార్యక్రమంలో ఎంపీడీఓ రాజేశ్వర్ రావు, డిప్యూటీ ఎంపీడీఓ సూర్య నారాయణ రాజు, ఏపీఎం శ్రీనివాస్ రాజు, ఏపీవో చంద్రమోహన్, అంగన్వాడీ టీచర్స్,వీ ఓఎస్ పాల్గొన్నారు.

## విత్తన గుళికల తయారీపై రైతులకు అవగాహన కార్యక్రమం



**ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** మండలం పరిధిలో నర్సిపూడి గ్రామ పంచాయితీ వద్ద శుక్రవారం సేంద్రీయ వ్యవసాయ సిబ్బందితో విత్తన గుళికల తయారీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విత్తన గుళికల తయారీ విధానం, వాటి ఆవశ్యకత గురించి రైతులకు సేంద్రీయ వ్యవసాయ మండల ఎఫ్ఎంటి కర్రా సూర్య ప్రకాష్, ఐసిఆర్పి తోరాటి నాగ మహేశ్వరరావు వివరించారు. వర్షాధారిత ప్రాంతాల్లో వ్యవసాయం చేస్తున్న రైతులకు ఈ పద్ధతి ఎంతగానో ఉపయోగపడుతుందని, విత్తన గుళికలు మన పొలాల్లో వేసుకోవడం వల్ల అతి తక్కువ వర్షం, నీటి లభ్యత సమయంలో ఈ విత్తన గుళికలు ఎంతగానో ఉపయోగపడతాయని వారు పేర్కొన్నారు. ఘన జీవామృతం, బంకమట్టి, బూడిద, విత్తనాలతో వీటిని రూపొందించాలని సూచించారు.కార్యక్రమంలో దొంగ నాగసూర్యవతి, ఐసిఆర్పిలు దుర్గా ప్రకాష్, నాగదేవి, జ్యోతి, దివ్య, నాగబాబు, సత్యవేణి తదితరులు పాల్గొన్నారు.

## కవయిత్రి మొల్లమామను ఆదర్శంగా తీసుకోవాలి



**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** శాలివాహన సంక్షేమ సంఘం మాచవరం సంఘ బిల్డింగ్‌లో శాలివాహన సంక్షేమ సంఘం అధ్యక్షులు మానేపల్లి వీర బ్రహ్మం ఆధ్వర్యంలో కవయత్రి మొల్లమాంబ 587వ జయంతి అత్యంత ఘనంగా శుక్రవారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తొలి కవయిత్రి మహిళగా మొల్లమాంబను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. కూటమి నాయకులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కాంగ్రెస్ నాయకులు, భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొని మొల్లమాంబ విగ్రహానికి కి పూలదండలు వేసి జయంతి వేడుకలు నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పి.గన్నవరం నియోజకవర్గ కన్వీనర్ గన్నవరపు శ్రీను, పేరీ కామేశ్వరరావు, బిజెపి నాయకులు నల్ల పవన్ కుమార్, అంబాజీపేట మండలం ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వర రావు, జడ్పిటిసి బూడిద వరలక్ష్మి , దాసరి వీర వెంకట సత్యనారాయణ, బొంతు పెదబాబు, పేరీ శ్రీను, దొమ్మేటి సత్యమోహన్ కురసా ఆంజనేయులు, ఏటీఎంఏ డైరెక్టర్ పత్తి దత్తుడు, నీటిపారు కమిటీదల శాఖ డైరెక్టర్ సిరిగినీడి వెంకటేశ్వరరావు, అంబాజీపేట సొసైటీ చైర్మన్ అరిగెల సూరిబాబు , కొర్లపాటి కోట బాబు, అప్పన శ్రీను, సుధా బత్తుల రాము, ఉందర్తి నాగబాబు, కొల్లుదివాకర్ వీరిని గోపాలం, కాంగ్రెస్ నాయకులు మాచవరపు శివన్నారాయణ, ములపర్తిమోహన్ రావు, నెల్లి వెంకటరమణ, అంబాజీపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మేటి వినోద్, కొల్లు సరోజిని, శాలివాన సంఘం నాయకులు సలహాదారుడు దొడ్డిపట్ల శ్రీనివాస్, దేవగుత్తాపు శ్రీనివాస్ కొడమంచిలి సూరిబాబు, ఇందుపల్లి సత్తిబాబు, మంతెన లక్ష్మీ, మంతెన శ్రీనివాస్ అధికార ప్రతినిధి, ఆదుర్తి నారాయణమూర్తి, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో ఘనంగా మొల్లమాంబ జయంతి వేడుకలు




**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** సామాన్యుల కవయిత్రి మొల్లమాంబ సేవలు చిరస్మరణీయం బీసీ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంత కుమారి తెలుగు సాహిత్య చరిత్రలో అట్టడుగు వర్గం నుంచి ఎదిగి, పండితులు, అందరికీ సులభంగా అర్థమయ్యే రీతిలో రామాయణాన్ని అందించిన మహా కవయిత్రి అతుకూరి మొల్లమాంబ స్ఫూర్తితో మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని రెడ్డి అనంత కుమారి పిలుపునిచ్చారు. అమలాపురం కలెక్టరేట్‌లోని వివేకానంద సమావేశ మందిరంలో నిర్వహించిన మొల్ల జయంతి కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలుగు సాహిత్యంలో మొల్లమాంబ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని చెప్పారు. వాల్మీకి సంస్కృతంలో రచించిన రామాయణాన్ని సామాన్యులకు అర్థమయ్యేలా సులభమైన తెలుగులో 'మొల్ల రామాయణం'గా రచించి ఆమె చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. సుమారు 870 పద్యాలతో రూపొందిన ఈ కావ్యం తెలుగు సాహిత్యంలో ఒక మహత్తర కృతి అని తెలిపారు. అలాగే శ్రీకృష్ణదేవరాయలు కాలంలో జీవించిన మొల్లమాంబ, తన కావ్యాన్ని ఏ రాజుకూ అంకితం చేయకుండా కేవలం పరమేశ్వరుడికే అంకితం చేసిన గొప్ప శివభక్తురాలని పేర్కొన్నారు. కడప జిల్లా గోపవరంలో కుమ్మరి కుటుంబంలో జన్మించిన ఆమె ప్రతిభను గుర్తిస్తూ భారత ప్రభుత్వం 2017లో మొల్లమాంబ చిత్రంతో తపాలా బిళ్ళను విడుదల చేయడం ఆమెకు దక్కిన అరుదైన గౌరవమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి మాట్లాడుతూ మొల్లమాంబ మహిళా సాహిత్యానికి మార్గదర్శకురాలని, ఆమె జీవితం నేటి తరం మహిళలకు స్ఫూర్తిదాయకమని అన్నారు.అనంతరం చైర్మన్ రెడ్డి అనంత కుమారి మరియు జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి కలిసి మొల్లమాంబ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్లు, జిల్లా అధికారులు, ప్రముఖులు పాల్గొన్నారు.

## మొల్ల జయంతి ఉత్సవంలో ఎమ్మెల్యే బండారు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** తెలుగు భాష ఉన్నంతవరకు మొల్లమాంబ కీర్తి నిలిచి ఉంటుంది మొల్ల రామాయణం అజరామరం అచ్చ తెలుగులో రామాయణాన్ని రచించి అజరామరమైన కీర్తిని పొందిన మహాకవయిత్రి మొల్లమాంబ ఖ్యాతి తెలుగు భాష ఉన్నంత వరకు నిలిచి ఉంటుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కొనియాడారు. మొల్లమాంబ జయంతి సందర్భంగా వాడపాలెం ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే బండారు కవయిత్రి మొల్ల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సామాన్య కుటుంబంలో పుట్టి ఎన్నో కష్టాలు పడి తొలి తెలుగు కవయిత్రిగా మొల్లమాంబ ఎదిగిన తీరు అందరికీ ఆదర్శమన్నారు. మొల్ల రామాయణంలో పద్యాలు సామాన్యులకు సైతం అర్థమయ్యే విధంగా ఉంటాయని వ్యాఖ్యానించారు. మొల్లమాంబ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగగా నిర్వహించడం తెలుగు భాషకే గర్వకారణమన్నారు.

## మహిళల ప్రతిభకు, పట్టుదలకు మొల్లమాంబ జీవితం స్ఫూర్తిదాయకం



**ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** మహిళల ప్రతిభకు, పట్టుదలకు మహాకవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ జీవితం స్ఫూర్తిదాయకమని ఆలమూరు ఎంపీడీవో ఏ రాజు అన్నారు. మహాకవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ (మొల్ల) జయంతి సందర్భంగా మండల కేంద్రమైన ఆలమూరు మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో జయంతి వేడుకలు నిర్వహించారు. మొల్లమాంబ చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో రాజు మాట్లాడుతూ 16వ శతాబ్దానికి చెందిన ప్రముఖ తెలుగు కవయిత్రి మొల్లమాంబ తన అపారమైన ప్రతిభతో తెలుగు సాహిత్యంలో ప్రత్యేక స్థానం సంపాదించారని తెలిపారు. ఆమె రచించిన మొల్ల రామాయణం సరళమైన భాషలో ఉండి సామాన్య ప్రజలకు సైతం సులభంగా అర్థమయ్యే గొప్ప కావ్యమని పేర్కొన్నారు. మహిళల ప్రతిభకు, పట్టుదలకు మొల్లమాంబ జీవితం స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలు



**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** అంబాజీపేట మండలం మాచవరం గ్రామంలో శాలివాహన కళ్యాణ మండపములో కవయిత్రి మొల్ల మాంబ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అంబాజీపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. తొలితా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దొమ్మేటి వినోద్ కుమార్, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు మాచవరపు శివన్నారాయణ, ములపర్తి మోహన రావు నెల్లి వెంకటరమణ, ఆదుర్తి నారాయణమూర్తి మహిళా నాయకురాలు కొల్లు సరోజిని తదితరులు పాల్గొన్నారు.

విశ్వం వాయిస్
అవినీతిపై - అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY
కాకినాడ జిల్లా ఎడిషన్
శనివారం, 14 మార్చి 2026
www.viswamvoice.com





# వ్యవసాయం కన్న పాడి పరిశ్రమ మిన్న ...!

- వ్యవసాయ సేద్యంలో నష్టభయాలు ఎక్కువ
- తగు జాగ్రత్తలు పాటిస్తే పాడిపరిశ్రమే లాభసాటి
- పాడి పశువులను ఎల్లవేళలా వైద్యంతో సంరక్షించాలి
- పశుసంవర్ధక సిబ్బంది 8 గంటలకే విధుల్లో కెళ్ళాలి
- రాత, బయోమెట్రిక్ హాజరు నమోదు చేయాలి
- సిబ్బంది మూమెంట్ రిజిస్టర్లను నిర్వహించాలి
- సంయుక్త సంచాలకులు డాక్టర్ వడ్డి శ్రీధర్
- డాక్టర్ వడ్డి శ్రీధర్‌కు ఘన పౌర సన్మానం





**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రస్తుత కాలమాన పరిస్థితుల్లో వ్యవసాయ రంగం కన్నా పాడి పరిశ్రమ రంగమే కాస్త లాభసాటిగా ఉందని, అందువల్ల పాడి పరిశ్రమను మరింతగా ప్రోత్సహించాలని కాకినాడ జిల్లా పశు సంవర్ధక శాఖకు కొత్తగా విధుల్లో చేరిన ఇంఛార్జి సంయుక్త సంచాలకులు డాక్టర్ వడ్డి శ్రీధర్ పిలుపును ఇచ్చారు. వ్యవసాయంలో ప్రకృతి వైపరీత్యాలతో నష్టం వాటిల్లుతుంది. పాడి పరిశ్రమలో కూలీలు తగ్గి లాభసాటిగా ఉంటుంది. నానాటికీ పాడి పరిశ్రమలో పశువుల సంఖ్య క్రమంగా తగ్గుతూ వస్తోంది. పశుగ్రాసం, దాణా ధరలు రైతులకు అందుబాటులో లేకపోవడమే కారణం. అయినప్పటికీ పాడి పరిశ్రమ అభివృద్ధిలో రైతుల శ్రమకు పశు సంవర్ధక శాఖ క్షేత్ర స్థాయి సిబ్బంది సైదోడుగా ఉంటూ పశువులకు అను నిత్యం సకాలంలో వైద్యాన్ని అందిస్తూ ఆ రంగం మరింత అభివృద్ధి కృషి చేయాలని ఆయన వివరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం - పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ప్రత్తిపాడు నియోజకవర్గంలోని మండల కేంద్రం శంఖవరంలోని శంఖవరం ఏరియా ప్రభుత్వ పశువుల ఆస్పత్రి పరిధిలోని శంఖవరం, రౌతులపూడి మండలాల పశుసంవర్ధక ఆస్పత్రుల కార్యాలయాలు, క్షేత్ర స్థాయి సిబ్బందికి శంఖవరం సచివాలయం1 లో సమీక్షా సమావేశాన్ని శుక్రవారం ఉదయం నిర్వహించారు. ఇప్పుడు పశు సంపద ధనవంతుల వద్ద లేదు. ఇది గ్రామాల్లోనూ, బలహీన వర్గాల వద్దే ఉంది. ఇదే వారికి గొప్ప ప్రధాన సంపద. ఒక్కో పశువు రూ. 1,000,00 నుంచి రూ. 1,80,000 వరకూ ఉంది. వీటిని వైద్యంతో కాపాడి సంరక్షించే బాధ్యత మీదే. ప్రతీ పశువు మీదా కేసు స్టడీ చెయ్యాలి. ప్రతీ పశువూ 20 రోజుల బాడీ హిస్టరీ మీ దగ్గర ఉండాలి. అవసరమైతే థర్మా మీటర్లను మీరే స్వచ్ఛందంగా కొనుగోలు చేయండి. పశువులకు అవసరమైనన్ని సూది మందులను నేను ఇస్తానంటూ శ్రీధర్ భరోసా ఇచ్చారు. క్షేత్రాలకు సిబ్బంది ఏ సమయంలో వెళుతున్నారని గ్రామ పశుసంవర్ధక సహాయకులను ప్రశ్నించి, 9 గంటలకని జవాబివ్వగానే ఆయన ఖిన్నులు అయ్యారు. ఇది దురలవాటు. 9 తర్వాత వెళ్లొద్దు. ఆ సమయానికి రైతులు తమ పశువులను పొలాలకు తోలుకు పోతారని, అప్పుడు ఇళ్ళకు వెళ్ళి ఏం చేస్తారని, మీ పనిని గోపాల మిత్రలు తన్నుకు పోతారని, మీరు ఉదయం 8 గంటలకే రైతులను చేరుకోవాలని సూచించారు. పశువులు మూగజీవాలు. అవి తమ రోగాన్ని చెప్పుకోలేవు. రైతులు చెప్పినదాన్ని బట్టి వెంటనే వైద్యం చేయడం మంచి పద్ధతి కాదు. జీవాల వద్ద రెండు నుంచి నాలుగు గంటలైనా ఉండి రోగ లక్షణాలను స్వయంగా పరిశీలించి, రోగ నిర్ధారణ చేసాకే వైద్యం చేయాలని సూచించారు. అలాగే గ్రామాల్లో సర్వే చేసి పాడి రైతులకు కావాల్సిన అవసరతలను గుర్తించాలి. దాన్ని బట్టి పథకాలను రూపొందించి అమలు చేయాలి. మీకన్న 95 శాతం సామర్థ్యంతో పని చేస్తున్న మిగతా సిబ్బందితో మీరు పోటీ పడాలని, నెలకు రూ. 30,000 జీతం తీసుకుంటున్న మీరు రోజుకు రూ. 100 ల పనిగా కనీసం నాలుగు పాడి పశువులకైనా వైద్యం చేయాలని వడ్డి శ్రీధర్ హితవు పలికారు. మీరు పుస్తకం, బయోమెట్రిక్ హాజరు రెండింటినీ నమోదు చేయాలని, ఎప్పుడు ఎందుకు ఏ పని మీద ఎక్కడికి వెళుతున్నారో, ఎప్పుడొస్తారో మూమెంట్ రిజిస్టర్లను నిర్వహించాలని ఆదేశించారు. రైతు అవసరాలకు అనుగుణంగా మీ ఫోన్లను 24 గంటలూ ఆన్ లోనే ఉంచాలి. ఆఫ్ చేయకూడదు. ఏ ప్రాంతంలోనైనా సిగ్నల్ ఉన్న ఫోన్లనే వాడండి. రైతులకు అందుబాటులోనే ఉంచండి, మీరు ఎల్లప్పుడూ ఏకరూపతా (యూనిఫారం) దుస్తులనే ధరించండని ఆదేశించారు. గొర్రెల జనాభా నమోదులో ఎంత వరకూ ప్రగతి సాధించారని ప్రశ్నించి, రౌతులపూడి మండలంలో 75 శాతం, శంఖవరం మండలంలో 70 శాతమని జవాబు రాగా ఆలస్యం ఎందుకు అవుతుందని ప్రశ్నించారు. ఇంకా పూర్తి స్థాయిలో అంతర్జాలంలో నమోదు చేయాల్సి ఉందని, వారం రోజుల్లో పూర్తవుతుందని కత్తిపూడి పశువైద్యులు కాకర్ల ప్రసాద్ వివరణ ఇచ్చారు. దీంతో శ్రీధర్ సంతృప్తి పడ్డారు. జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా మనం16 తేదీ నుంచి గాలి కుంటు వ్యాధి నివారణా టీకాలు వేసే కార్యక్రమంలోకి వెళుతున్నాం. దీనికి వందల కోట్ల రూపాయలను ప్రభుత్వం వ్యయం చేస్తోంది. టీకాలు వృధా చేస్తే వాటి ఖరీదు మీ నుంచే రాబడతాం. గాలి కుంటు వ్యాధి నివారణా టీకాల కార్యక్రమం గురించి గ్రామాల్లో బాగా ప్రచారం చేయండి. ప్రజాప్రతినిధులు, నేతలకూ విధిగా చెప్పండని ఆదేశించారు. ఇంకా పలు అంశాలపై సుదీర్ఘంగా సమీక్షించారు. చర్చించారు. గాలి కుంటు వ్యాధి నివారణా కార్యక్రమ ప్రచార పత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప సంచాలకులు డాక్టర్ అంబేద్కర్, శంఖవరం, రౌతులపూడి మండలాల సహాయ సంచాలకులు పీతల మనోజ్ కుమార్ పాల్గొన్నారు.

# చక్కర్లు కొడుతున్న పులి రాజా... చిక్కడంలేదు మరి...!?

◆ బంధించేందుకు ఇనుప ఉచ్చుల ఏర్పాటు ◆ పజలను అప్రమత్తం చేస్తున్న అధికారులు ◆ రాత్రి పహారా కాస్తోన్న అటవీ సిబ్బంది

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలో చక్కర్లు కొడుతున్న పులి అటవీశాఖ అధికారులు బంధించే ప్రయత్నాలకు ఎంతకూ చిక్కడం లేదు. ఎప్పటికప్పుడు గ్రామం మార్చి వేరే గ్రామంలో సంచరిస్తున్న పులి అధికారులకు పట్టపగలే చుక్కలు చూపిస్తోంది. నియోజకవర్గంలోని శంఖవరం మండలం రాజవరం, మాసంపల్లి గ్రామాల మధ్య సరుగుడు తోటల్లో పులిని బంధించేందుకు అటవీశాఖ అధికారులు ఇనుప బోను ఉచ్చులను ఏర్పాటు చేస్తున్నారు. ఇదే సమయంలో ఈ పులి రాజా మరో పక్క గొంధి కొత్తపల్లి వద్ద రహదారిని దాటింది. ఇదే సమయంలో ఇదే రహదారిలో వెళ్తున్న బడి పిల్లల బస్సులోని విద్యార్థులకు పులి కనిపించడంతో ఒక్కసారిగా భయాందోళనలకు గురయ్యారు. అచ్చంపేట బొట్టా చిన్న



సత్తిబాబు కొబ్బరి తోటలో కూడా సంచరించింది. ప్రస్తుతం ఈ పులి రాజా గొంధి కొత్తపల్లి, అచ్చంపేట గ్రామ ప్రాంతాల మధ్య అరటి తోటల్లో దర్జాగా సంచరిస్తోంది. కొబ్బరి, అరటి తోటల్లో పులి సంచారం స్థానికంగా కలకలం రేపింది. కొబ్బరి తోటలోకి పులి వెళ్లడంతో అటవీశాఖ సిబ్బంది డ్రోన్ కెమెరాలతో గాలింపు చర్యలు చేపట్టారు. కొబ్బరి తోటల సాంద్రత వల్ల పులులు దాక్కునే అవకాశం ఉంది. ఇనుప ఉచ్చు స్థావరాల్లో పులిని బంధించేందుకు కాకినాడ జిల్లా అటవీశాఖ అధికారి డి.రవీంద్ర ఆధ్వర్యంలో అటవీశాఖ అధికారులు విశ్వ ప్రయత్నాలను కొనసాగిస్తున్నారు. మరో పక్క ఆయా గ్రామాల ప్రజలు సురక్షితంగా ఉండేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని శంఖవరం సెక్షన్ అటవీశాఖ అధికారి గంటిమళ్ళ నాగేశ్వరరావు ఎప్పటికప్పుడు లౌడ్ మైక్ ప్రచారం ద్వారా అప్రమత్తం హెచ్చరికలను జారీ చేస్తున్నారు. రౌతులపూడి అటవీశాఖ అధికారి పైడా శ్యాం కుమార్ నేతృత్వంలోని బృందం అధికారులు రాత్రి పహారా కాస్తున్నారు.

## అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ కార్యక్రమం

**కాత్రేనికోన, విశ్వం వాయిస్ న్యూస్ :** కాత్రేనికోన మండలం చెయ్యేరు గ్రామంలో నిర్వహించిన అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ కార్యక్రమంలో గౌరవ ప్రభుత్వ విప్ మరియు ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు) పాల్గొని రైతులకు ఆర్థిక సహాయాన్ని లాంఛనంగా అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు



చేస్తున్న అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు పెట్టుబడి సహాయం అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ పథకం కింద కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం కిసాన్ పథకం సహాయంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా ఆర్థిక సహాయం అందిస్తూ రైతులకు మరింత మద్దతు కల్పిస్తోంది. ముమ్మిడివరం నియోజకవర్గంలో మొత్తం 23,555 మంది రైతులకు రూ. 13.06కోట్ల ఆర్థిక సహాయం అందజేయబడుతుందని తెలిపారు.

**మండలాల వారీగా చూస్తే :** ఐ.పోలవరం మండలం - 6197 మంది రైతులకు రూ.3.49 కోట్లు, కాత్రేనికోన మండలం - 5627 మంది రైతులకు రూ.3.08 కోట్లు, తాళ్లరేవు మండలం - 4036 మంది రైతులకు రూ.2.33 కోట్లు ముమ్మిడివరం మండలం - 7695 మంది రైతులకు రూ.4.16 కోట్లు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు మొత్తం రూ.20,000 వరకు పెట్టుబడి సహాయం అందించబడుతుందని, ఇందులో కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ ద్వారా రూ.6,000, రాష్ట్ర ప్రభుత్వం రూ.14,000 అందిస్తున్నట్లు తెలిపారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు రైతు సోదర సోదరీ మణులు రైతు కార్మికులు, కౌలు రైతులు మీడియా మిత్రులు అధికారులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం



**విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి**

ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా అమలాపురం పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అమలాపురం శాసనసభ్యుడు అయితాబత్తుల ఆనందరావు, అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కిడ్నీ ఆరోగ్యం పరిరక్షణ, కిడ్నీ వ్యాధుల నివారణ, ముందస్తు జాగ్రత్తలు వంటి అంశాలపై వైద్యులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఆరోగ్యకరమైన జీవనశైలి పాటించడం, తగినంత నీరు తాగడం, రక్తపోటు మరియు మధుమేహాన్ని నియంత్రణలో ఉంచుకోవడం ద్వారా కిడ్నీ సంబంధిత వ్యాధులను నివారించవచ్చని వైద్యులు సూచించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, డీసీఎంఎస్ చైర్మన్ చంద్రమౌళి, తిక్కిరెడ్డి నేతాజీ, బీజేపీ నాయకుడు నల్లా పవన్, జనసేన నాయకుడు ఆర్డీఎస్ ప్రసాద్, నల్లా చిట్టిబాబు, వలవల శివరావు, ఆవుపాటి గోపాల్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు, సిబ్బంది, కూటమి నాయకులు కార్యక్రమంలో పాల్గొని ప్రపంచ కిడ్నీ దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా ప్రజలు కిడ్నీ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.

## డ్రగ్స్ రహిత సమాజంకై నడుద్దాం

3 కి.మీ వాక్‌ని జయప్రదం చెయ్యండి
- మార్చి 22న డ్రగ్స్ రహిత సమాజంకై నడుద్దాం
- పోస్టర్ ఆవిష్కరించిన రాజమండ్రి కమిషనర్ రాహుల్ మీనా




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** డ్రగ్స్ రహిత సమాజం కోసం నడుద్దాం పోస్టర్ ఆవిష్కరించిన రాజమండ్రి కమిషనర్ రాహుల్ మీనా. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు వై. భాస్కర్, ఎన్. రాజా డి.వై.ఎఫ్.ఐ జిల్లా కన్వీనర్ వి. రాంబాబు మాట్లాడుతూ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల 93 వ వర్ధంతి సందర్భంగా అమర వీరులను స్మరించుకుంటూ డ్రగ్స్ రహిత సమాజం కోసం నడుద్దామని 3 కి.మీ నడక పెడుతున్నామన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం ప్రస్తుతం యువత, విద్యార్థులు, ప్రజలు డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాలకు అలవాటుపడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. కావున ప్రజల్లో చైతన్యం తీసుకు రావటానికి డ్రగ్స్, గంజాయి మత్తు పదార్థాలను దూరంగా ఉండాలి అని డ్రగ్స్ రహిత సమాజం నిర్మిద్దాం అని ప్రజలను చైతన్య పరుస్తూ ఈ నడక కార్యక్రమం నిర్వహించటం జరుగుతుంది. ఈ కార్యక్రమం మార్చి 22న ఉదయం 6.30 గంటలకు రాజమండ్రి సెంట్రల్ జెయిల్ పార్క్ నుంచి ప్రారంభం అవుతుందని పుష్కర్ ఘాట్ దగ్గర ముగింపు అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొన వచ్చని అన్నారు. 100 రూపాయలు కట్టి రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారికి టి షర్ట్, సర్టిఫికెట్, స్నాక్స్ ఇస్తామని తెలియజేసారు. రిజిస్ట్రేషన్ కొరకు 9014654909, 8331926628 సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానీకం పాల్గొని డ్రగ్స్ రహిత సమాజం కోసం అందరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ జిల్లా కమిటీ సభ్యులు కె. జ్యోతిర్మయి, కార్తిక్ డి.వై.ఎఫ్.ఐ నాయకులు రాజేష్, వెంకటేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పదవ తరగతి పరీక్షార్థులూ...


# ఓ గంట ముందొచ్చేయండి...!



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఈ 2025-2026 విద్యా సంవత్సరం పదో తరగతి పబ్లిక్ పరీక్షలను ఈ మార్చి నెల 16 వ తేదీ నుంచి ఏప్రిల్ 1 వరకూ రోజు విడిచి రోజు పద్ధతిలో నిర్వహించేందుకు నిర్ణయిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ మాధ్యమిక విద్య సెకండరీ విద్యా కమిషన్ ప్రకటించిన విషయం తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 9 సబ్జెక్టుల్లో ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకూ ఈ పరీక్షలను నిర్వహిస్తారు. 16 న మొదటి భాష,18 న రెండవ భాష, 21 న ఆంగ్లం, 23 న గణితం, 25 న ఫిజికల్ సైన్స్, 28 న జీవశాస్త్రం, 30 న సామాజిక అధ్యయనాలు, 31 న ఫస్ట్ లాంగ్వేజ్ పేపర్-2, ఏప్రిల్ 1న వృత్తి సంబంధిత పరీక్షలను నిర్వహిస్తారు. ఆయా పరీక్షా కేంద్రాలు ఉన్న ఊర్ల బస్ మార్గాల్లో పరీక్షార్థులకు రానూ పోనూ ఉచిత ప్రయాణానికి "ఫ్రీ బస్ సౌకర్యం"ను కూడా ప్రభుత్వం కల్పించింది. ఇందులో భాగంగా కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలంలో నాలుగు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. శంఖవరం జిల్లా ప్రజా పరిషత్తు ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రానికి 258, ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాల కు 178, కత్తిపూడి జిల్లా ప్రజా పరిషత్తు ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రానికి 241, అన్నవరం శ్రీ వీర వెంకట దేవస్థానం ఉన్నత పాఠశాలకు 214 మంది చొప్పున మొత్తం 891 మంది పరీక్షార్థులను కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో పరీక్షలు సజావుగా జరిగేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లనూ పూర్తి చేసామని, పరీక్షార్థులు అందరూ పరీక్షా కేంద్రాలకు ఒక గంట ముందుగానే హాజరు కావాలని, పరీక్షలను ప్రశాంత వాతావరణంలో జరిపేందుకు అందరు సిబ్బంది సహకరించాలని శంఖవరం మండల విద్యాధికారి సూరిశెట్టి వెంకట రమణ శుక్రవారం మధ్యాహ్నం మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో కోరారు.

రూ. 4 లక్షలూ లంచం కాదు...

# మేచింగ్ గ్రాంటుగా చెల్లించాం



**తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టిన పెన్షనర్స్ అసోసియేషన్**

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ పెన్షనర్స్ అసోసియేషన్ (గుంటూరు)కు అనుబంధంగా ఉన్న కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలంలోని అన్నవరం శాఖ నుంచి స్థానిక పంచాయతీ రూ.4,000,00లను లంచంగా తీసుకున్నదని సామాజిక "భాధ్యత" లేని ఓ వార్తా పత్రికలో ఈ మార్చి 12 న ప్రచురితమైన వార్త పూర్తిగా వాస్తవ విరుద్ధమని ఆ రూ.4,000,00 లను చెల్లించిన సంఘం శుక్రవారం ముక్త కంఠంతో ఖండించింది. విధుల విరమణ ఉద్యోగుల సంఘం అన్నవరం శాఖ నుండి గ్రామ పంచాయితీ వారు రూ.4,00,000/- లు అక్రమంగా వసూలు చేసి గ్రామ పంచాయితీ స్థలం లో బిల్డింగ్ నిర్మాణం చేపట్టినట్లు వార్త వచ్చియున్నది. ఇది సత్య దూరము. మా సంఘం నుండి ఎవ్వరూ అక్రమంగా వసూళ్లు చేయలేదు. గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయంలో మా సంఘానికి భవన నిర్మాణానికి స్థానిక గ్రామ పంచాయితీ తీర్మానం చేసి స్థలాన్ని కేటాయించింది. సదరు స్థలంలో మా సంఘానికి భవనాన్ని నిర్మించడానికి ప్రభుత్వ నిధులు విడుదల కోరుతూ మేమందరం మాజీ ఎమ్మెల్యే పూర్ణ చంద్ర ప్రసాద్ ని అభ్యర్థించాం. మేచింగ్ గ్రాంటుగా సంఘం నుంచి రూ. 4,00,000 లను గ్రామ పంచాయితీకి చెల్లిస్తే భవన నిర్మాణం చేపట్టగలమని హామీ ఇచ్చారు. ఈ హామీ మేరకే మేం గ్రామ పంచాయితీకి రూ. 4,00,000 లను చెల్లించగా గ్రామ పంచాయితీ వెంటనే తగు రశీదు ఇచ్చింది. మిగిలిన నిధులను గ్రామ పంచాయితీ నుండి తీర్మానం చేసి సాంకేతిక మంజూరు, పరిపాలనా ఆమోదాన్ని తీసుకొని, ఆంధ్రప్రశ్ పంచాయితీ రాజ్ శాఖ సాంకేతిక నిబంధనలు ప్రకారమే నిర్మాణం చేపట్టారు. ఇందులో ఏ విధమైన అవినీతి, నిధులు దుర్వినియోగం జరగలేదు. ఎవ్వరూ ఏ విధమైన లంచం వసూలు చేయలేదని సంఘం బహిరంగ లేఖ ద్వారా ప్రకటించింది. అంతే కాకుండా సామాజిక "భాధ్యత" ఏ కొంచెం కూడా లేని తప్పుడు వార్తను ఖండిస్తున్నామని అన్నవరం పెన్షనర్స్ అసోసియేషన్ ప్రకటించింది. ఇకపై తప్పుడు వార్తలను ఎవరైనా ప్రచురిస్తే చట్టపరమైన చర్యలను తీసుకుంటామని అసోసియేషన్ హెచ్చరించింది. దీంతో బాటుగా ఇదే మాదిరిగా ఆ పత్రికలోని మరో తప్పుడు కథనాన్ని మరో సంఘం కూడా తీవ్రంగా ఖండించింది. ఆక్షేపించింది. అన్నవరం సర్వే నెం. 99 లో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి నిర్మాణానికి గ్రామ పంచాయితీ పాలకవర్గం తీర్మానం చేసి 3 సెంట్ల త్రికోణాకారపు (కోసు ముక్క) స్థలాన్ని కేటాయించి సహకరిస్తుంటే, దీనిలో అవినీతి దందా అంటూ ఏ సామాజిక "భాధ్యత" లేని పత్రిక తప్పుడు వార్తా కథనాన్ని ప్రచురించి ప్రచారం చేయడాన్ని కూడా సంబంధిత శ్రీవీర బ్రహ్మేంద్ర కంసాలి చేతివృత్తుల సంక్షేమ సేవా సంఘం ఖండించింది. కాల జ్ఞాని అయిన వీర బ్రహ్మం గుడిని నిర్మించడము తప్పా ? అని సంఘం బహిరంగంగా ప్రశ్నించింది. ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సహాయ సహకారంతో గుడిని నిర్మించు కోవడానికి మా సంఘం ఆశపడుతున్న క్రమంలో ఇలాంటి తప్పుడు వార్తల ప్రచురణ చాలా దురదృష్టకరం. గుడి నిర్మాణానికి స్థలాన్ని కేటాయించడానికి సర్పంచ్ శెట్టిబత్తుల కుమార్ రాజా, పాలకవర్గం అంగీకరించారే తప్ప మా వద్ద నుండి ఒక్క రూపాయి కూడా తీసుకోలేదు. ఇలాంటి భాద్యత లేని తప్పుడు వార్తలను ప్రచురించి వద్దని అన్నవరం శ్రీ వీర బ్రహ్మేంద్ర కంసాలి చేతివృత్తుల సంక్షేమ సేవా సంఘం బహిరంగంగా హెచ్చరించింది.

రైతుల సంక్షేమం కోసం

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రాధాన్యత


**కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్**



**కాజులూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** రైతుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యే క ప్రాధాన్యత కల్పిస్తూ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నా యని కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ పేర్కొన్నారు. కాజు లూరు మండలం శీల గ్రామంలో అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం 3వ విడత ఆర్థిక సహాయం విడుదలకు సంబంధించిన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ఆయన స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు రైతులతో కలిసి పాల్గొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగం అనంతరం కాకినాడ జిల్లా అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ మూడో విడత ఆర్థిక సహాయానికి సంబంధించిన మెగా చెక్కును జేసీ అపూర్వ భరత్ చేతుల మీదుగా రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా జేసీ అపూర్వ భరత్ మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత నిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని రైతన్నలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అన్నదాత సుఖీభవ- పియం కిసాన్ మూడో విడత ఆర్థిక సహాయం రాష్ట్ర ప్రభుత్వం నేరుగా రైతులు బ్యాంక్ ఖాతాలకు జమ చేస్తుందని, అర్హత కలిగిన రైతులు ఎవరికైనా ఈ లబ్ధి జమ కాకపోతే ఆందోళన పడకుండా తమకు దగ్గరలోని రైతు సేవా కేంద్రంలోని అధికారులను సంప్రదించాలని జేసీ భరత్ రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాజులూరు మండలం తహసీల్దార్ జీఎస్.ఠాగూర్, ఎంపీడీవో రాంబాబు స్థానిక సర్పంచ్ కోమలి వెంకటరమణ, ప్రజాప్రతినిధులు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కవయిత్రి మొల్ల జయంతి వేడుకలు

**బండారులంక, విశ్వం వాయిస్ న్యూస్ :** తెలుగు సాహిత్యానికి అమూల్యమైన సేవలు అందించిన మహా కవయిత్రి ఆతుకూరి మొల్ల మాంబ జయంతి సందర్భంగా శుక్రవారం అమలాపురం మండలం బండారులంక గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పెనుమాల సునీత అధ్యక్షతన ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఆమె



రచించిన మొల్ల రామాయణం ద్వారా సులభమైన తెలుగు భాషలో రామాయణాన్ని ప్రజలకు అందించి సాహిత్యానికి చిరస్థాయి కీర్తిని తీసుకొచ్చారనీ అన్నారు.ఆమె స్ఫూర్తి సమాజానికి ఎప్పటికీ మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు.ఈ సందర్భంగా ఆమెను స్మరించుకుంటూ గ్రామ ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గ్రామ కార్యదర్శి శ్రీనివాసరావు, పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

తూర్పు గోదావరి జిల్లా ఎడిషన్

శనివారం, 14 మార్చి 2026
www.viswamvoice.com





# పదోతరగతిలో మంచి మార్కులతో ఉత్తీర్ణులవ్వాలి

**కూటమి ప్రభుత్వ ప్రోత్సాహంతో విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలి**

**దివాన్ చెరువు జెడ్.పి.పి. హైస్కూలు పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందచేసిన డాక్టర్ ఖండవల్లి లక్ష్మి**







**రాజానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, వాటిని వినియోగించుకొని విద్యార్థినీ విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఆంధ్ర, తెలంగాణ) మహిళా చైర్ పర్సన్, టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా సెక్రటరీ, ఆల్ ఇండియా షెడ్యూల్డ్ కులాల రాష్ట్ర మహిళా విభాగం ప్రెసిడెంట్ డాక్టర్ ఖండవల్లి లక్ష్మి సూచించారు. దివాన్ చెరువు ఎస్.డి.ఎస్. ఎం.జెడ్.పి.పి హైస్కూలు పదోతరగతి విద్యార్థినీ విద్యార్థులకు శుక్రవారం ఆమె పరీక్ష ప్యాడ్లు పెన్నులు ఇతర సామాగ్రి అందచేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ ఖండవల్లి లక్ష్మీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. బాల బాలికలు ఉన్నత విద్య అభ్యసించేం దుకు ఫీజు రీఎంబెర్స్మెంట్ పథకం అమలు చేస్తున్నారని, అలాగే బుక్స్ స్టేషనరీ, కాస్మోటిక్స్, క్రీడా పరికరాలు అందించి విద్యార్థినిలను ఉన్నత చదువులు చదువుకునేందుకు ప్రోత్సహిస్తున్నారని వివరించారు. విద్యార్థులు వీటిని వినియోగించుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత సమాజంలో సెల్ ఫోన్ విద్యార్థుల చదువుకు ప్రతిబంధకంగా మారిందని దానిని నివారించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 13 సంవత్సరాల వయస్సు ఉన్న విద్యార్థులు సెల్ ఫోన్ వినియోగించకుండా నివారించేందుకు చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకొని మంచి మార్కులతో 10వ తరగతిలో ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. 16 నుంచి పదో తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థినీ విద్యార్థులకు ఖండవల్లి లక్ష్మి ఆల్ ది బెస్ట్ చెప్పారు. తాను చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి ఫిబ్రవరి 22వ తేదీన హైదరాబాద్ జూబ్లీ హిల్స్ లోనిప్రసాద్ ల్యాబ్ లో ఆదర్శ కళానిలయం సంస్థ "స్వర్ణ నంది" అవార్డు తో సత్కరించారని ఆమె తెలిపారు. ఇప్పటివరకు తనకు 11అవార్డులు వచ్చాయని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# అన్నదాతకు అండగా మోదీ ప్రభుత్వం

**రాయవరం మండలం లొల్లలో ఘనంగా 'పీఎం కిసాన్' సంబరాలు**

**దేశవ్యాప్తంగా 9.32 కోట్ల మంది రైతులకు రూ.19,000 కోట్ల నిధుల జమ**



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** దేశవ్యాప్తంగా కోట్లాది మంది రైతుల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం కిసాన్) పథకం 22వ విడత నిధుల విడుదల సందర్భంగా రాయవరం మండలం లొల్ల గ్రామంలో బిజేపి శ్రేణులు ఘనంగా సంబరాలు నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ చాట్రాతి జానకి రాంబాబు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా బీజేపీ కిసాన్ మోర్చా అధ్యక్షుడు చింతా తమ్మిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తొలుత బిజేపి జిల్లా ఉపాధ్యక్షులు, లొల్ల గ్రామ సర్పంచ్ చాట్రాతి జానకి రాంబాబు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సుమారు 9.32 కోట్ల మంది రైతులకు రూ.19,000 కోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వం నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేసిందని, 22వ విడతగా ప్రతి రైతుకు రూ.2,000 చొప్పున పెట్టుబడి సాయం అందిందన్నారు. అనంతరం బీజేపీ కిసాన్ మోర్చా అధ్యక్షుడు చింతా తమ్మిరెడ్డి మాట్లాడుతూ, 2019 ఫిబ్రవరిలో ప్రారంభమైన పీఎం కిసాన్ పథకం ద్వారా ఇప్పటివరకు దేశవ్యాప్తంగా సుమారు రూ.3.9 లక్షల కోట్లకు పైగా నిధులు రైతుల ఖాతాల్లో జమ అయ్యాయని, ఏటా మూడు విడతల్లో రూ.6,000 చొప్పున అందిస్తూ మోదీ ప్రభుత్వం రైతులకు వెన్నుదన్నుగా నిలుస్తోందన్నారు. దళారీ వ్యవస్థ లేకుండా నేరుగా రైతుల ఖాతాల్లోకి నిధులు జమ చేయడం ద్వారా పారదర్శక పాలన అందిస్తుందని వివరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం హామీ మేరకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు అదనపు బలం చేకూరుతోందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని రైతుల తరపున ఎంపిక చేసిన కొంతమంది రైతులకు నాయకులు ప్రతీకాత్మక మెగా చెక్కులను అందజేస్తూ, రైతు సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న పథకాల గురించి వివరించారు. కొన్ని సాంకేతిక కారణాల వల్ల పీఎం కిసాన్ నిధులు అందని రైతులు ఈకేవైసీ పూర్తి చేయడం, ఆధార్ కార్డును బ్యాంక్ ఖాతాకు లింక్ చేయడం, భూమి రికార్డులలో ఉన్న సమస్యలను సరిచేసుకోవడం వంటి చర్యలు తీసుకోవాలని నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శాఖ దుర్గా శ్రీనివాస్, మండల ఇన్చార్జ్ కోన సత్యనారాయణ, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, అంగర జనార్ధనాచార్యులు, ముప్పాటి కృష్ణ, గారపాటి బ్రహ్మయ్య చౌదరి, గొలుగూరి శివ నారాయణ రెడ్డి, పలువురు పార్టీ కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

**మేడిశెట్టి వారి వివాహ వేడుకలో**

# పాల్గొన్న బత్తుల వెంకటలక్ష్మి



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సీతానగరం మండలం చిన్నకొండెపూడి గ్రామంలో జరుగుచున్న మేడిశెట్టి వారి వివాహ వేడుకలో జనసేన పార్టీ నా సేవ కోసం నా వంతు కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి పాల్గొని మేడిశెట్టి రామకృష్ణ కుమార్తె నూతన వధువు చి.ల.సౌ. వీరమణిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసారు. వీరి వెంట జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ మావుళ్ళమ్మ తల్లి జాతర మహోత్సవంలో..



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలంలో అత్యంత వైభవంగా జరుగుగుచున్న శ్రీశ్రీశ్రీ మావుళ్ళమ్మ జాతర మహోత్స వంలో జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ కో-ఆర్డి నేటర్ బత్తుల వెంకటలక్ష్మి అమ్మవారిని దర్శించారు. ఈ సందర్భంగా అమ్మవారికి పూలు పళ్ళు సమర్పించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బత్తుల వెంకటలక్ష్మి మాట్లాడుతూ శ్రీ శ్రీ శ్రీ మావుళ్ళమ్మ తల్లి అమ్మవారి దర్శన భాగ్యం కలిగినందుకు ఎంతో సంతోషకరమని అలాగే ఆ అమ్మవారి దీవెనలు సకల జనుల పైన ఎల్లప్పుడూ ఉండాలని తెలియజేశారు. అనంతరం బత్తుల వెంకటలక్ష్మిని ఉత్సవ కమిటీ మరియు గ్రామ నాయకులు సత్కరించి అమ్మవారి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ప్రకృతి వ్యవసాయ మిషన్ ప్రణాళికపై**

# సునీత అధ్యక్షతన ప్రత్యేక సమావేశం



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం స్థానిక మండల సమాఖ్య స్త్రీ శక్తి భవనము నందు ప్రకృతి వ్యవసాయంలో భాగంగా జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ ప్రణాళికపై సీతానగరం మండల ఫార్మర్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షురాలు సునీత అధ్యక్షతన మండల స్థాయి కన్వర్జెన్సీ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వచ్చిన అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ ప్రకృతి వ్యవసాయం ఏ డి పి ఎం. వల్లీ మాట్లాడుతూ అందరూ సేంద్రియ వ్యవసాయం చేయాలని సేంద్రియ వ్యవసాయానికి కావలసిన సలహాలు సూచనలు తెలియ చేయడం జరిగింది. ప్రస్తుతం చేస్తున్న వ్యవసాయం వలన వాటికి వాడుతున్న ఎడువుల వలన వస్తున్న అనారోగ్యాలు వివరించడం జరిగింది. సేంద్రియ వ్యవసాయం ఏ విధంగా చేయాలి సేంద్రియ ఎరువులు ఏవిధంగా తయారు చేసుకోవాలి అనేది వివరించడం జరిగింది. మాస్టర్ ట్రైనర్ హరిచంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఆవు పేడ, వానపాములు ద్వారా స్వయంగా ఎరువులు తయారు చేసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా సేంద్రియ వ్యవసాయం ద్వారా పండించిన కూరగాయలను స్టాల్స్ పెట్టించి స్వయం సహాయక సభ్యులకు చూపించి ఏ విధంగా పండించుకుని ఆరోగ్యం కాపాడుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు కందికట్ల అరుణ కుమారి, ఎ.పి.ఎం సూరమ్మ ,సి.సీలు ధారా లక్ష్మీ,వెంకటలక్ష్మి హరిబాబు మరియు ఎపిసిఎన్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్యాస్ పట్ల ఆందోళన అవసరం లేదు

**గ్యాస్ సక్రమ సరఫరాలో చర్యలు తీసుకుంటున్నాం : ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** గ్యాస్ సరఫరా విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళనలు చెందాల్సిన అవసరం లేదని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. గ్యాస్ సరఫరా విషయంలో కావాల్సిన అన్ని చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ మేరకు ఆయన సివిల్ సప్లైస్, నగరంలో గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యాలతో శుక్రవారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ పరిణామాల కారణంగా గ్యాస్ సిలిండర్ల కొరత ఆందోళనలు ఏర్పడుతున్నాయన్నారు.

**ప్రజల ఆందోళనలకు సమాధానం :**

అంతర్జాతీయ సమస్యల వల్ల డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల కొరత భయంతో ప్రజలు ఎక్కువగా బుక్ చేసుకుంటున్నారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు పేర్కొన్నారు. అయితే ప్రతి డీలర్ ఏజెన్సీలో తగిన నిల్వలు ఉన్నాయని స్పష్టం చేశారు. జాయింట్ కలెక్టర్ దృష్టికి విషయం తీసుకెళ్లి, కంపెనీలతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

**బుకింగ్ టైమింగ్, ఆన్‌లైన్ సమస్యలు :** గ్యాస్ ఏజెన్సీల బుకింగ్ రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు మాత్రమే ఉండటం వల్ల ఖాతాదారులుఆందోళన చెందుతున్నారని.... ఆన్‌లైన్ బుకింగ్ నంబర్ ఓవర్‌లోడ్ కావడం వల్ల పని చేయకపోవటంపై ఎమ్మెల్యే అధికారులతో సమీక్షించినట్లు తెలిపారు. ప్రత్యామ్నాయ నంబర్ ను త్వరలో అందుబాటులోకి తెచ్చి, ప్రతి ఏజెన్సీలో నంబర్ ఉంచేలా చర్యలు తీసుకుంటామన్నారు.



**30 రోజుల నియమం... అధికారుల సంప్రదింపు :** అర్బన్ ఏరియాలో ఒక సిలిండర్ డెలివరీ తర్వాత 30 రోజులు కొత్త సిలెండర్‌ను బుకింగ్ చేసుకోవాలనే అధికారులు చర్యలు చేపట్టారన్నారు. ఏదైనా సమస్య ఉంటే గ్యాస్ ఏజెన్సీలు, అధికారులను సంప్రదించాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు విజ్ఞప్తి చేశారు.

**బ్లాక్ మార్కెట్‌పై కఠిన హెచ్చరిక :** గ్యాస్ సిలెండర్ల డెలివరీ విషయంలో డీలర్లు... డెలివరీ బాయ్స్ బాధ్యతగా ఉండాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆదేశించారు. ఓటీపీ బేస్ గా జరుగుతున్న సిలెండర్ల డెలివరీలో తప్పులు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గ్యాస్ సమస్యలు ఉన్నప్పటికీ... సివిల్ సప్లైస్ డిపార్ట్‌మెంట్, గ్యాస్ డీలర్లతో రోజూ సమీక్షలు జరుపుతూ ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూస్తామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ హామీ ఇచ్చారు.

# కల్తీపాల ఘటనలో మరొకరు మృతి

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమహేంద్రవరంలో జరిగిన పాలు కల్తీ ఘటనకు సంబంధించి చికిత్స పొందుతున్న రెడ్డి అనంత లక్ష్మి (55) ఈరోజు ఉదయం 9.18 గంటలకు మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. ఆమెకు పాలు కల్తీ ఘటన అనంతరం తీవ్ర మూత్రపిండ వైఫల్యం సమస్యతో రాజమహేంద్రవరంలోని డెల్టా ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. చికిత్స పొందుతున్న ఆమె శుక్రవారం ఉదయం 9.18 గంటలకు ఆమె మృతి చెందినట్లు ఆసుపత్రి అధికారులు ప్రకటించారు. ఈ విషయాన్ని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కె.వెంకటేశ్వరరావు తెలియజేశారు. అనంతలక్ష్మి కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలియచేశారు.

## 20న శ్రీ మద్దూరి అన్నపూర్ణయ్య స్మారక అవార్డు ప్రధాన ఉత్సవం

**మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్‌కు అవార్డుతో సత్కారం**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, ఆంధ్ర నేతాజీ శ్రీ మద్దూరి అన్నపూర్ణయ్య స్మారక అవార్డును ఈ ఏడాది మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ కు అందజేస్తున్నట్లు సమితి ప్రధాన కార్యదర్శి బెజవాడ రంగారావు తెలియజేశారు. శుక్రవారం రాజమండ్రి చాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో సమితి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలు విషయాలను వివరించారు. మద్దూరి అన్నపూర్ణయ్య 127వ జయంతిని పురస్కరించుకొని ఈ స్మారక అవార్డును అందజేస్తున్నామన్నారు. 20వ తేదీన ఉదయం 10:30 గంటలకు జండా పంజా రోడ్డులో ఉన్న శ్రీ మద్దూరి అన్నపూర్ణయ పార్కులో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తారని తెలిపారు. అనంతరం ప్రకాశం నగర్ లోని శ్రీ ధర్మం చర కమ్యూనిటీ హాల్లో జయంతి సభ నిర్వహించి అవార్డుతో మాణిక్య వరప్రసాద్ ను సత్కరిస్తామన్నారు. అలాగే స్వతంత్ర సమరయోధులు అరవ ఆదినారాయణమూర్తి అవార్డును యోగ శిక్షకులు మన్యం శ్రీనివాస్ కు, ఉండవల్లి వెంకటసుబ్బారావు అవార్డును పొలసానపల్లి హనుమంతరావుకు, ఏసీవై రెడ్డి అవార్డును బుద్ధ శ్రీనివాస్ కు, చల్లా అప్పారావు అవార్డును డాక్టర్ పిల్లాడి పరమహంసకు, తులసి గంగాధర రామారావు అవార్డును అమీర్ పాషాకు, మద్దూరి అన్నపూర్ణయ్య పురస్కారాన్ని అడుసుమిల్లి వెంకట సూర్య సత్యనారాయణ బాబు చౌదరికి, మద్దూరి అన్నపూర్ణయ్య పురస్కారాన్ని అల్లు జయశ్రీకి అందజేస్తున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు అందరు పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో సమితి ఉపాధ్యక్షులు కూరెళ్ళ హనుమంతరావు, న్యాయ సలహాదారులు కూనపరెడ్డి శ్రీనివాస్, సభ్యులు కోడూరి సుబ్రహ్మణ్యం, జాన్సన్ చాలిసరి తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ మద్దతుతోనే మహిళల అభివృద్ధి

**మాగ్నా ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ చందన పర్వత వర్ధిని - మహిళల అభివృద్ధికి స్వర్ణాంధ్ర కృషి శ్లాఘనీయం**

**81వ బ్యాచ్ కుట్టి శిక్షణ విద్యార్థులకు సర్టిఫికెట్లు బహూకరణ**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మహిళలు అభివృద్ధి చెందడంలో కుటుంబ సభ్యుల పాత్ర కీలకమైనదని సాధనా ఫౌండేషన్ చైర్మన్ మాగ్నా ఆసుపత్రి అధినేత్రి డాక్టర్ చందన పర్వత వర్ధిని అన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక లాలాచెరువులో గల స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమ ప్రాంగణంలో జరిగిన 81వ బ్యాచ్ కుట్టు శిక్షణ విద్యార్థుల ముగింపు సభకు పర్వత వర్ధిని ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులు అత్తమామలతో పాటు భర్త సహకారం కూడా స్త్రీ అభివృద్ధిలో ఉంటుందన్నారు. స్వర్ణాంధ్ర సేవా సంస్థ 28 సంవత్సరాలుగా మహిళల సాధికారతకు విశేష కృషి చేస్తుందని ఆమె కొనియాడారు. మహిళలందరూ తమ కాళ్ళ మీద తాము నిలబడడానికి చేతివృత్తులు దోహదపడతాయి అన్నారు. మహిళ విద్యావంతురాలి సంపాదన దిశగా ముందుకు వెళుతూ కుటుంబ సంక్షేమ బాధ్యత తీసుకోవాలన్నారు. సమావేశానికి స్వర్ణాంధ్ర ముఖ్య నిర్వాహకులు లయన్ డాక్టర్ గుబ్బల రాంబాబు అధ్యక్షత వహించారు. ఇప్పటివరకూ సుమారు 20వేల మంది మహిళలకు కుట్టు, మగ్గం, బ్యూటిషన్, కంప్యూటర్లలో ఉచిత శిక్షణ అందించామన్నారు. నూతన బ్యాచ్ ప్రారంభమైందని ఆసక్తి గల మహిళలు స్వయంగా స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమంలో సంప్రదించాలని కోరారు. ఈ సందర్భంగా ఉత్తీర్ణత సాధించిన 90 మందికి సర్టిఫికెట్లను పర్వత వర్ధిని చేతుల మీదుగా అందించారు. డాక్టర్ పర్వత వర్ధిని తల్లి పిల్లల ఆసుపత్రిని నిర్వహించడంతోపాటు సాధన ఫౌండేషన్ ద్వారా సేవలందించడానికి రాంబాబు ప్రశంసించారు. ఈ సందర్భంగా పర్వత వర్ధిని దుస్సాలుతో సత్కరించి స్వర్ణాంధ్ర తరపున రాంబాబు విద్యార్థినులతో కలిసి జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణాంధ్ర కుట్టు టీచర్ దివ్య, బ్యూటీషియన్ టీచర్ సింధు, మీరా కుమారి, ఝాన్సీ, జీవన జ్యోతి, కుసుమ, కుమారి, లక్ష్మి, భిన్నమ్మ రజిని,సత్య, తదితరులు పాల్గొన్నారు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY
సువర్ణావకాశం
₹99/- లకే మీ ప్రకటన!
స్థానిక వ్యాపారాన్ని పదిమందికి పరిచయం చేయండి! అత్యంత తక్కువ ధరకే క్లాసిఫైడ్స్.
ఇల్లు అమ్మకాలు / అద్దెలు
వాహనాల అమ్మకం
ట్యూషన్ & & విద్య
ఉద్యోగ అవకాశాలు
సర్వీసు& రిపేర్లు
ఇతర ప్రకటనలు
ఎందుకు విశ్వం వాయిస్?
అత్యంత తక్కువ ధర (₹99 మాత్రమే)
కాకినాడ పరిధిలో విస్తృత ప్రచారం
సోషల్ మీడియాలోనూ ఉచిత ప్రమోషన్
ఇప్పుడే సంప్రదించండి: 9246033999, 7579339999 9246033999 కాకినాడ కార్యాలయం

## యూట్యూబ్‌లో దూసుకుపోతున్న
# దీవానా టీజర్..




ప్రస్తుతం చిన్న సినిమాలకు ఊహించని రెస్పాన్స్ వస్తుంది. ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలైన చిత్రాలు బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్నాయి. ఇక ఇప్పుడు మరో సినిమా సైతం బాక్సాఫీస్ వద్ద ఆకట్టుకోవడానికి రెడీ అయ్యింది. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో వస్తున్న ఈ సినిమా టీజర్ ఇప్పుడు దూసుకుపోతుంది. ఇంతకీ ఆ సినిమా ఏంటీ అనుకుంటున్నారు. తెలుగు సినీరంగంలో తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో వస్తున్న సినిమాలకు మంచి రెస్పాన్స్ వస్తున్న సంగతి తెలిసిందే. ఎలాంటి అంచనాలు, హడావిడి లేకుండా తెరకెక్కించిన పలు చిత్రాలు బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకున్నాయి. ప్రస్తుతం సోషల్ మీడియాలో మారుమోగుతున్న సినిమా పేరు దీవానా. శ్రీకాంత్ సంగిశెట్టి దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాలో హర్షిత్, స్నేహ ప్రధాన పాత్రలలో నటిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టీజర్ రిలీజ్ చేయగా యూట్యూబ్ లో దూసుకుపోతుంది. విడుదలైన కొన్ని గంటల్లోనే ఊహించని రెస్పాన్స్ వచ్చింది. అమ్మాయిలు ఎంత అందంగా ఉంటే అంత సతాయిస్తారు .. నా దృష్టిలో ఆ అమ్మాయి మాత్రమే అందంగా ఉంటుంది అని వచ్చే డైలాగ్స్ ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా ఈ టీజర్ ఇప్పుడు యూత్ ను ఎక్కువగా ఆకట్టుకుంటున్నాయి. ఈ సినిమాతో హర్షిత్ రెడ్డి, స్నేహ మణిమేగలై వెండితెరపై తమ టాలెంట్ నిరూపించుకోనున్నారు. సినిమాలో హర్షిత్ రెడ్డి లుక్స్, యాక్టింగ్ చూస్తేంటే నటుడిగా తనదైన ముద్ర వేయడం ఖాయమని తెలుస్తోంది. తక్కువ బడ్జెట్ తో నిర్మిస్తున్న ఈ సినిమా టీజర్ ఇప్పుడు మరింత ఆసక్తిని క్రియేట్ చేస్తుంది. ఈ చిత్రానికి ఈశ్వర్ చంద్ సంగీతం అందించారు. ఈ సినిమాకు గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్ విడుదల చేయాలని భావిస్తుంది. ఈ సినిమాను నిజమైన లోకేషన్లలో షూటింగ్ చేయడం.. అలాగే హీరో నుంచి సినిమాలో ప్రతి పదం పక్కా తెలంగాణ భాష కావడంతో జనాలకు తొందరగానే రీచ్ అయ్యేలా కనిపిస్తుంది. పల్లెటూరిలో ఉండే ప్రేమ.. వ్యత్యాసాన్ని ఈ సినిమా ద్వారా మరోసారి చూపించనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా టీజర్ దూసుకుపోతుంది.


సినీ వాయిస్ CINEMA

# మనశాంతి కోసం స్మశానానికి వెళ్తా..

## పాజిటివ్ ఎనర్జీ వస్తుందంటున్న హీరోయిన్



సినిమా ఇండస్ట్రీలో చాలా మంది హీరోయిన్స్ టాలీవుడ్ లో చేసింది తక్కువ సినిమాలే కానీ స్టార్ హీరోయిన్స్ రేంజ్ లో క్రేజ్ సొంతం చేసుకుంటున్నారు. అలాగే కొంతమంది కోట్లు కూడబెడుతున్నారు. మరి కొంతమంది మాత్రం కనిపించకుండా పోతున్నారు. ఇక పైన కనిపిస్తున్న హీరోయిన్ ను గుర్తుపట్టారా.? ఆమె ఇప్పుడిప్పుడే హీరోయిన్ గా మంచి క్రేజ్ సొంతం చేసుకుంటుంది. చిన్న చిన్న పాత్రలు చేసి ఆతర్వాత హీరోయిన్స్ గా మారి సక్సెస్ అవుతున్నారు. వారిలో ఈ చిన్నది ఒకరు. చిన్న చిన్న పాత్రలు చేసి ఇప్పుడు క్రేజీ హీరోయిన్ గా మారింది. అంతే కాదు తన అందచందాలతో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటుంది. అంతే కాదు మనశాంతి కోసం స్మశానికి వెళ్తాను అని చెప్పి షాక్ ఇచ్చింది. ఇంతకూ ఆమె ఎవరంటే.. కామాక్షి భాస్కర్ల.. ఈ బ్యూటీ చైనాలో ఎంబీబీఎస్ చదివి, అపోలో హాస్పిటల్‌లో కొంతకాలం డాక్టర్‌గా చేసింది ఆమె, తర్వాత సినిమా రంగంలోకి అడుగుపెట్టింది. కామాక్షి తన నటనా జీవితాన్ని 2019లో "ప్రియురాలు" చిత్రంతో ప్రారంభించింది. అయితే, ఆమెకు నిజమైన గుర్తింపు 2021లో విడుదలైన "మా ఊరి పొలిమేర" చిత్రంతో వచ్చింది. ఆ తర్వాత "పొలిమేర 2?లో లక్ష్మీ పాత్రలో నటించి మరింత ప్రశంసలు అందుకుంది. ఈ చిత్రంలో ఆమె నటనకు గానూ 2024లో న్యూ ఢిల్లీలో జరిగిన 14వ దాదా సాహెబ్ ఫాల్కే ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఉత్తమ నటి అవార్డును గెలుచుకుంది. ఇదిలా ఉంటే కామాక్షి భాస్కర్ల చేసిన కామెంట్స్ కొన్ని సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఇటీవలే కామాక్షి "12 ఎ రైల్వే కాలనీ" అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకువచ్చింది. ఈ సినిమా ప్రమోషన్స్ లో కామాక్షి మాట్లాడుతూ.. ఆసక్తికర కామెంట్స్ చేసింది. తనకు నిరాశగా అనిపించినప్పుడు లేదా మనసుకు శాంతిని బలాన్ని కావాలని కోరుకున్నప్పుడు కచ్చితంగా తాను స్మశానానికి వెళ్తానని తెలిపింది. స్మశానానికి వెళ్లడం ద్వారా నాలో తెలియని పాజిటివ్ ఎనర్జీ వస్తుందని కామాక్షి చెప్పుకొచ్చింది. ఈ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.





# ముస్లిం యువకుడిని పెళ్లి చేసుకున్న మోనాలిసా ఇస్లాం మతంలోకి మారనుందా?

ప్రయాగ్‌రాజ్ కుంభమేళా సందర్భంగా రాత్రికి రాత్రే ఇంటర్నెట్ సెన్సేషన్‌గా మారిన మోనాలిసా భోంస్లే , తన ప్రియుడు ఫర్మాన్ ఖాన్‌ను కేరళలో వివాహం చేసుకుంది. కేరళలోని పూవార్ సమీపంలోని అరుమనూర్‌లోని నాయనార్ ఆలయంలో హిందూ సంప్రదాయాల ప్రకారం ఈ జంట వివాహం చేసుకున్నారు. ఈ వివాహం తర్వాత మోనాలిసా భోంస్లే ఇస్లాం మతంలోకి మారుతుందా? అని కొందరు సందేహాలు వ్యక్తం చేశారు. దీనికి మోనాలిసా- ఫర్మాన్ ఖాన్ సమాధానం ఇచ్చారు. వివాహం తర్వాత జరిగిన విలేకరుల సమావేశంలో మోనాలిసా మాట్లాడుతూ, "మేము హిందూ సంప్రదాయం ప్రకారం వివాహం చేసుకున్నాము. నేను ఇస్లాం మతంలోకి మారలేదు. కాబట్టి ఇది లవ్ జిహాద్ కాదు" అని స్పష్టం చేసింది. నుదిటిపై సింధూరం ధరించి, ఫార్మాన్ ఇంతకు ముందు ఈ వివాహానికి అంగీకరించలేదు. నేను అతనిని ఒప్పించి ఈ వివాహం చేసుకున్నాను' అని చెప్పింది. ఇదే సందర్భంగా ఫర్మాన్ ఖాన్ మాట్లాడుతూ, 'మేమిద్దరం కళాకారులం. మేము అన్ని మతాలను గౌరవిస్తాము. ప్రేమలో మతం మార్చుకోవాల్సిన అవసరం లేదు' అని అన్నారు. తద్వారా తన భార్య మోనాలిసా భోంస్లే ఇస్లాం మతంలోకి మారదని ఆయన స్పష్టం చేశారు. షూటింగ్ కోసం కేరళలో ఉన్నప్పుడు మోనాలిసా రక్షణ కోరుతూ తిరువనంతపురం పోలీసులను ఆశ్రయించింది. తన తండ్రి తనను బలవంతంగా తన స్వగ్రామానికి తీసుకెళ్లి ఒక బంధువుతో వివాహం చేయడానికి ప్రయత్నించాడని ఆమె ఆరోపించింది. "నా కజిన్‌ను నేను వివాహం చేసుకోవాలనుకోవడం లేదు, అందుకే నేను ప్రేమించిన వ్యక్తిని వివాహం చేసుకున్నాను" అని ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. మరోవైపు మోనాలిసా మైనరా? మేజరా? అన్న విషయంపై తీవ్ర గందరగోళం నెలకొంది. దీనికి తెరదించుతూ ఆమె తన బర్త్ సర్టిఫికెట్ ను విలేకరుల సమావేశం సాక్షిగా అందరికీ చూపించింది.తనకు 18 ఏళ్లు నిండాయని క్లారిటీ ఇచ్చింది. 'మోనాలిసా మేజర్ కాబట్టి, ఆమె ఇష్టానుసారం జీవించే హక్కు ఆమెకు ఉంది' అని పోలీసు అధికారులు తెలిపారు.

# ఇండియా గెలిచింది.. యాడ్ల మార్కెట్ ఊగిపోయింది..

## వరల్డ్ కప్‌తో రూ.1500 కోట్ల రికార్డు



టీ20 వరల్డ్ కప్ 2026 లో టీమ్ ఇండియా విజయం కేవలం క్రీడా పరంగానే కాకుండా, ఆర్థికంగానూ రికార్డులు సృష్టించింది. ప్రకటనల ద్వారా ఏకంగా రూ. 1500 కోట్ల కు పైగా ఆదాయం లభించింది. టీ20 వరల్డ్ కప్ 2026లో భారత జట్టు విశ్వవిజేతగా నిలిచి దేశమంతటా పండగ వాతావరణాన్ని నింపింది. వరుసగా రెండోసారి, మొత్తంగా మూడోసారి ప్రపంచ కప్‌ను ముద్దాడి టీమిండియా చరిత్ర సృష్టించింది. అయితే ఈ గెలుపు కేవలం ఆటగాళ్లకు, అభిమానులకే కాదు.. ఐసీసీతో పాటు ప్రకటనకర్తలకు కూడా భారీ లాభాలను తెచ్చిపెట్టింది. తాజా నివేదికల ప్రకారం..ఈ మెగా టోర్నీ ద్వారా కేవలం అడ్వర్టైజ్‌మెంట్ల రూపంలోనే వెయ్యి కోట్ల రూపాయలకు పైగా ఆదాయం లభించింది. ముఖ్యంగా భారత్-పాకిస్థాన్ మ్యాచ్, ఫైనల్ పోరు ఈ కనకవర్షానికి ప్రధాన కారణమయ్యాయి. ఎక్స్ఛేంజ్ ఫర్ మీడియా నివేదిక ప్రకారం.. ఈ వరల్డ్ కప్‌లో కేవలం ప్రకటనల ద్వారానే సుమారు రూ.1500 కోట్లకు పైగా ఆదాయం సమకూరింది. టోర్నీ ప్రారంభంలో అంచనాలు తక్కువగా ఉన్నప్పటికీ, భారత్ వరుస విజయాలతో దూసుకుపోవడంతో బ్రాండ్లన్నీ క్యూ కట్టాయి. సాధారణంగా జరిగే చిన్న మ్యాచ్‌లకు 10 సెకన్ల యాడ్ స్లాట్ ధర రూ. 7.5 లక్షలు ఉండగా, టోర్నీ రసవత్తరంగా మారుతున్న కొద్దీ ఆ ధర రూ.16 లక్షల వరకు పెరిగింది. ఇక దాయాదుల పోరు భారత్-పాక్ మ్యాచ్ విషయానికి వస్తే, ఆ క్రేజ్ మామూలుగా లేదు. కేవలం 10 సెకన్ల యాడ్ కోసం కంపెనీలు రూ.20 నుంచి 25 లక్షల వరకు వెచ్చించాయి. సెమీఫైనల్, ఫైనల్ మ్యాచ్‌లకు కూడా యాడ్ రేట్లు ఆకాశాన్ని తాకాయి. ఈ మ్యాచ్‌ల కోసం 10 సెకన్ల స్లాట్ ధర రూ.15 నుంచి 20 లక్షల మధ్య పలికింది. అరామ్కో, డిపి వరల్డ్, ఎమిరేట్స్ వంటి ఐసీసీ ప్రధాన స్పాన్సర్లు ఒక్కో కంపెనీ ప్రకటనల కోసం సుమారు రూ.75 కోట్లు ఖర్చు చేశాయి. ఇతర కంపెనీలు కూడా తమ బ్రాండ్ ఇమేజ్ కోసం రూ.15 నుంచి 20 కోట్ల వరకు కుమ్మరించాయి. టీమిండియా టైటిల్ రేసులో ఉండటమే ఈ స్థాయిలో ఆదాయం పెరగడానికి ప్రధాన కారణమని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఇక మ్యాచ్ విషయానికి వస్తే, మార్చి 8న జరిగిన ఫైనల్‌లో భారత్ 96 పరుగుల భారీ తేడాతో న్యూజిలాండ్‌ను చిత్తు చేసింది. సంజూ శాంసన్ 89 పరుగులతో వీరవిహారం చేయడంతో భారత్ 255 పరుగుల భారీ స్కోరు సాధించింది. అనంతరం అక్షర్ పటేల్, జస్ప్రీత్ బుమ్రా తమ పదునైన బౌలింగ్‌తో కివీస్‌ను 159 పరుగులకే కట్టడి చేశారు. ఈ అద్భుత విజయం భారత క్రికెట్ చరిత్రలో మరో సువర్ణ అధ్యాయంగా నిలిచిపోవడమే కాకుండా, కమర్షియల్ గా కూడా వరల్డ్ కప్ చరిత్రలో అత్యంత విజయవంతమైన టోర్నీలలో ఒకటిగా నిలిచింది.

క్రీడా వాయిస్

# బ్యాటర్లకు దడ పుట్టించే టాప్ 5 బౌలర్లు..

## ఐపీఎల్ చరిత్రలో వికెట్ల సునామీ సృష్టించింది వీరే



క్రికెట్ పండగ ఐపీఎల్ అంటేనే బ్యాటర్ల రాజ్యమని అందరూ అనుకుంటారు. సిక్సర్లు, ఫోర్ల హోరులో బౌలర్లు బలి అవుతుంటారని భావిస్తారు. కానీ తన నైపుణ్యంతో బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టి, వికెట్లను వేటాడే బౌలర్లు కూడా ఈ లీగ్‌లో చరిత్ర సృష్టించారు. ఐపీఎల్ 2026 సీజన్ మార్చి 28 నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో, ఈ లీగ్ చరిత్రలో అత్యధిక వికెట్లు తీసి రికార్డులకెక్కిన టాప్ 5 బౌలర్ల గురించి ఆసక్తికర విషయాలు ఇక్కడ ఉన్నాయి. ఈ జాబితాలో భారతీయ బౌలర్ల ఆధిపత్యం స్పష్టంగా కనిపిస్తోంది.

**1. యుజువేంద్ర చాహల్ :** ఐపీఎల్ చరిత్రలో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా చాహల్‌నంబర్ 1 స్థానంలో ఉన్నాడు. 2013 నుంచి 2025 వరకు ఆడిన ఈ లెగ్ స్పిన్నర్ మొత్తం 221 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. ఆర్‌సీబీ, రాజస్థాన్ రాయల్స్ వంటి జట్లకు ఆడిన చాహల్, క్లిష్టమైన సమయాల్లో వికెట్లు తీయడంలో దిట్ట. కేవలం 22.76 సగటుతో వికెట్లు తీస్తూ ఐపీఎల్‌లో అత్యంత విజయవంతమైన బౌలర్‌గా నిలిచాడు.

**2. భువనేశ్వర్ కుమార్ :** రెండో స్థానంలో ఉన్న భువనేశ్వర్ కుమార్ ఐపీఎల్‌లో భారత పేస్ బౌలింగ్‌కు వెన్నెముకగా నిలిచాడు. ఇప్పటివరకు 190 మ్యాచ్‌లలో 198 వికెట్లు పడగొట్టాడు. ఈ 2026 సీజన్‌లో ఆయన మరో రెండు వికెట్లు తీస్తే 200 వికెట్ల మైలురాయిని అందుకున్న మొదటి భారతీయ ఫాస్ట్ బౌలర్‌గా చరిత్ర సృష్టిస్తాడు. ఒక ఇన్నింగ్స్‌లో 19 పరుగులకే 5 వికెట్లు తీయడం ఈయన కెరీర్ బెస్ట్ ప్రదర్శన.

**3. సునీల్ నరైన్ :** కోల్‌కతా నైట్ రైడర్స్ స్టార్ బౌలర్ సునీల్ నరైన్ 192 వికెట్లతో మూడో స్థానంలో ఉన్నాడు. ఈ జాబితాలో ఉన్న అందరికంటే అత్యుత్తమ ఎకానమీ రేటు (6.79) కలిగిన బౌలర్ ఈయనే. అంటే బ్యాటర్లు నరైన్ బౌలింగ్‌లో పరుగులు తీయడానికి చాలా ఇబ్బంది పడతారు. తన వైవిధ్యమైన బంతులతో వికెట్లు తీస్తూ కేకేఆర్ వరుస విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాడు.

**4. పీయూష్ చావ్లా :** నరైన్‌తో సమానంగా 192 వికెట్లతో పీయూష్ చావ్లా నాలుగో స్థానంలో కొనసాగుతున్నాడు. ముంబై ఇండియన్స్, పంజాబ్ కింగ్స్, కేకేఆర్ వంటి జట్లకు ఆడిన ఈయన, తన అనుభవంతో ఇప్పటికీ ప్రత్యర్థి బ్యాటర్లను బోల్తా కొట్టిస్తున్నాడు. లెగ్ స్పిన్‌తో పాటు గూగ్లీలను సంధించి వికెట్లు తీయడంలో చావ్లా శైలే వేరు.

**5. రవిచంద్రన్ అశ్విన్ :** ఈ జాబితాలో ఐదో స్థానంలో ఉన్న రవిచంద్రన్ అశ్విన్ 221 మ్యాచ్‌లలో 187 వికెట్లు సాధించాడు. క్యారమ్ బాల్స్ వేయడంలో దిట్ట అయిన అశ్విన్, బ్యాటర్ల వీక్‌నెస్ ఆధారంగా బౌలింగ్ చేస్తూ వికెట్లు పడగొడతాడు. విభిన్నమైన బౌలింగ్ యాక్షన్లు, టెక్నిక్స్‌తో ఐపీఎల్‌లో అత్యంత మేధావి బౌలర్‌గా ఈయన గుర్తింపు పొందాడు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...

భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైమ్ వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
తీర్పు వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603(146158), viswamvoice@gmail.com